www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525

Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 329 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Thursday, March,12, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## తెలంగాణ గవర్నర్‌గా

# శివప్రతాప్ శుక్లా

### రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం

### సిఎం రేవంత్ తదితరుల హాజరు..





హైదరాబాద్,మార్చి11: తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.

ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు.

2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.



## పశ్చిమాసియా యుద్ధంపై

# రాజకీయాలా..?

### కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని

### రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
### విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
### కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు



**తిరువనంతపురం,మార్చి11:** ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నా రంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## వంట గ్యాస్ సిలిండర్లపై కేంద్రం శుభవార్త..

# ఇక కష్టాలు తప్పినట్లే...



- బుక్ చేసిన రెండున్నర రోజుల్లోనే సిలిండర్ డెలివరీ..
- గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవన్న కేంద్రం..

**న్యూఢిల్లీ,మార్చి,11:** గత కొద్ది రోజులుగా వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం ఏర్పడటమే కాకుండా.. పంపిణీ ఆలస్యమవుతుండటంతో జనాల్లో ఆందోళన మొదలైంది. అంతర్జాతీయంగా చమురు సరఫరా మార్గాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా యన్న వార్తలతో.. అసలు గ్యాస్ దొరుకుతుందా లేదా అన్న భయం జనాలకు గురిచేసింది. చాలా మంది ముందు జాగ్రత్తగా బుకింగ్‌లు చేసుకుంటూ గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సామాన్యుల భయాందోళనలను పటాపంచలు చేస్తూ ఒక అదిరిపోయే శుభవార్త చెప్పింది. ప్రస్తుతం నెలకొన్న కొరత తాత్కాలికమేనని, గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ప్రణాళికను సిద్ధం చేసినట్లు కేంద్రం పేర్కొంది. కేవలం రెండున్నర రోజుల వ్యవధిలోనే సిలిండర్ డెలివరీ చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. దీనివల్ల ప్రజలు గంటల తరబడి ఏజెన్సీల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఎల్పీజీ ఉత్పత్తిని ఏకంగా 25 శాతం పెంచినట్లు కేంద్ర పెట్రోలియం శాఖ ప్రకటించింది.

## స్పీకర్ ఓం బిర్లాపై లోక్‌సభలో

# అవిశ్వాస తీర్మానంపై చర్చ

### ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదన్న రాహుల్ గాంధీ - విమర్శలను తిప్పికొట్టిన కేంద్రం



**న్యూఢిల్లీ,మార్చి,11:** పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత మాట్లాడకుండా స్పీకర్ ఓం బిర్లా అనేక సార్లు అడ్డుకున్నారని కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ చర్చ ప్రజాస్వామ్యం అన్నారు. పదే పదే స్పీకర్ ఓం బిర్లా తనను మాట్లాడకుండా అడ్డుకున్నారని.. లోక్‌సభ అనేది దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుం దని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ అనగానే... బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కలుగజేసుకుని.. ఎప్పుడూ... ఎప్పు డూ ఎప్పుడూ అని అడిగారు. ప్రధాని మోడీ స్పీకర్ కుర్చీని విపక్ష సభ్యులు చాలాసార్లు చుట్టుముట్టారని, కాగితాలు విసిరారని రవిశ ంకర్ ప్రసాద్ అన్నారు. కానీ స్పీకర్ ఎప్పుడూ నవ్వుతూనే ఉన్నారని పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలనే తీర్మానంపై లోక్‌సభలో చర్చ సాగుతోంది.



## 'ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ

# దాడి'

### స్పీకర్ తీర్పుపై కేటీఆర్ ఫైర్..!

**హైదరాబాద్,మార్చి,11:** ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెలువరించారు. రెండు పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశంపై తాజాగా మాజీమంత్రి కేటీఆర్ స్పందించారు. పార్టీ ఫిరాయి ంపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెడిడెంట్ ఫైర్ అయ్యారు. ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని కేటీఆర్ ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వెల్లడించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని పేర్కొన్నారు..

## కడియం శ్రీహరి.. దానంకు

# బిగ్ రిలీఫ్..

### అనర్హత పిటిషన్లపై స్పీకర్ సంచలన తీర్పు..



**హైదరాబాద్,మార్చి,11:** ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెలువరించారు. రెండు పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఇద్దరు సభ్యులు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. దీంతో దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు బిగ్ రిలీఫ్ లభించింది.

ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. "నేను కేసీఆర్‌కు జవాబుదారీగా ఉంటాను..

ఇన్ని రోజులు నాపై ఫిర్యాదు చేసిన వాళ్ల గురించి మాట్లాడలేదు. నాపై ఏ అధికారంతో ఫిర్యాదు చేశారని ఇప్పుడు అడుగుతున్నాను.

నాపై కొందరు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేశారఅని తీర్పుకు ముందు మీడియాతో వెల్లడించారు.



## బీఆర్ఎస్‌లోనే ఉన్నాం కానీ

# నాయకత్వానికి దూరంగా ఉన్నాం

### స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడిన కడియం శ్రీహరి
### -బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన పిటిషన్ చట్టబద్ధం కాదన్న శ్రీహరి
### -సభలో ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించలేదన్న శ్రీహరి

**హైదరాబాద్,మార్చి,11:** తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని, కానీ ఆ పార్టీ నాయకత్వానికి దూరంగా ఉన్నామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్ తనకు క్లీన్ చిట్ ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ,ఈ తీర్పును స్వాగతిస్తున్నానని అన్నారు. తమకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన పిటిషన్ చట్టబద్ధం కాదని ఆయనపేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తనకు ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని వెల్లడించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఎప్పుడూ ప్రజల ముందుకు వచ్చి పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడలేదని తెలిపారు. శాసన సభలో మేం ఎప్పుడూబీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నప్పటికీ, నాయకత్వానికి మాత్రమే దూరంగాఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తీసుకున్నారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కంటే ఎక్కువగా కేసీఆర్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని ఆరోపించారు.

# తప్పిన మరో ఘోర విమాన ప్రమాదం..



### ఫుకెట్ విమానాశ్రయంలో ల్యాండింగ్ సమయంలో సాంకేతిక లోపం
### - విమాన ముందరి చక్రం మొరాయించడంతో ఉద్రిక్త పరిస్థితి
### -రన్‌వే ఐదు గంటల పాటు మూసివేత
### - ప్రయాణికులందరూ సురక్షితమని ఎయిర్ ఇండియా ప్రకటన

**న్యూఢిల్లీ,మార్చి,11:** భారతీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన విమానం బుధవారం థాయిలాండ్‌లోని ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతున్న సమయంలో ప్రమాదానికి గురైంది. విమానం ముందు చక్రం లో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో విమానంలోని ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఢిల్లీ నుండి ఫుకెట్ వెళ్లిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం, ల్యాండింగ్ సమయంలో రన్‌వేపైకి రాగానే దాని ముందు చక్రం మొరాయించింది. విమానం రన్‌వే మధ్యలోనే నిలిచిపోవడంతో ఇతర విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

Thursday, March,12, 2026

# గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు చర్యలు

## వాటర్ ట్యాంక్‌ను స్వయంగా పరిశీలించి శుభ్రపరచించిన సర్పంచ్ చౌడపురం ప్రభాకర్

కొందుర్గు, మార్చి 11(ప్రజాదర్బార్):-గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో కొందుర్గు గ్రామపంచాయతీ పరిధిలోని ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ూనూ=) వాటర్ ట్యాంక్‌ను సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ స్వయంగా పరిశీలించి శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ట్యాంక్‌లో పేరుకుపోయిన మురికి, చెత్త, బ్యాక్టీరియాలను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌ను పూర్తిగా ఖాళీ చేసి, లోపల పేరుకుపోయిన మురికిని తొలగించి బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగించి పూర్తిస్థాయిలో శుభ్రపరిచారు. ట్యాంక్ గోడలు, అడుగు భాగం, పైపులైన్లు అన్నింటినీ పరిశుభ్రంగా కడిగి శుద్ధి చేయించారు. ఈ చర్యల ద్వారా నీటిలో ఉండే హానికరమైన సూక్ష్మజీవులు, బ్యాక్టీరియాలు నశించి ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం గ్రామపంచాయతీ ప్రాధాన్య కర్తవ్యమని అన్నారు. ట్యాంక్‌ను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రపరచడం వల్ల నీరు శుద్ధి అవడంతో పాటు దుర్వాసన తగ్గి నీటి నాణ్యత మెరుగుపడుతుందని చెప్పారు. అలాగే నీటిలో ఉండే హానికరమైన కీటకాలు, బ్యాక్టీరియా నశించడం వల్ల గ్రామ ప్రజలు వివిధ రకాల నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందుతారని వివరించారు. గ్రామ ప్రజలు కూడా తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని సర్పంచ్ కోరారు. ఇళ్లలో నీటిని నిల్వ చేసే పాత్రలను తరచుగా శు



భ్రం చేయడం, నీటి వృథాను నివారించడం వంటి అంశాలపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామంలో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు పంచాయతీ తరఫున పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు వాసురి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ఇటువంటి శుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పంచాయతీ ప్రతినిధులు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి వనరుల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా గ్రామపంచాయతీ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ.:జిల్లా కలెక్టర్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 11( ప్రజా దర్బార్): ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సి లర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ (గురువారం) గద్వాలలోని బీరెల్లి రహదా రిలో ఉన్న బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నూత నంగా ఎన్నికైన జోగులాంబ గద్వాల జిల్లాలోని సర్పం చులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వ హించబడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు



నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధి కారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగా హన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల సర్పంచులు, 4 మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి - బిజెపి మండల కార్యదర్శి కొండ గోపి

ప్రజా దర్బార్ చింతకాని మార్చ్. 11(ప్రతినిధి) చింతకాని హాస్పిటల్ కు ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని, చింతకాని మండల బిజెపి అధ్యక్షుడు కొండా గోపి గవర్నమెంట్ ఆసుపత్రి ముందు ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ పలుమార్లు వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోలేదని, అందుకే ధర్నా చేసి నిరసన తెలియజేశామని అన్నారు. అంబులెన్స్ సౌకర్యం లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలో చింతకాని మండల కేంద్రానికి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కనిపించలేకపోతున్నారని, ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని లేకుంటే కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని,పోలీస్ యంత్రాంగం బలవంతంగా నిరసన అడ్డుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం ప్రధాన కార్యదర్శి



గోదా మంగయ్య ఇమ్మడి సత్యనారాయణ, కోరిపల్లి శీను, సిద్ధార్థ, బక్క సత్యమూర్తి, సత్తెనపల్లి గోపి ,గోపాల్ కృష్ణ వేముల ఎల్లయ్య, దొడ్డా రామకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యార్థం బీరువా బహూకరణ

మునుగోడు మార్చి 11 (ప్రజా దర్బార్) ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యార్థం ముందడుగు వేసిన 2001- 2002 బ్యాచ్ మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 - 02 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలపై ఉన్న మమకారంతో పాఠశాలలో సౌకర్యార్థం పాఠశాలకు 1 బీరువా అందజేశారు..4 సీసీ కెమెరాలు ఏర్పాటు తోపాటు 2025 - 26 సంవత్సరంలో 10 వ తరగతిలో పాఠశాలలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి 12 వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 7 వేల రూపాయలు,తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 5 వేల రూపాయలు నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేస్తామనీ ప్రకటించడం జరిగింది...ముక్య అతిథిగా మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం పాల్గొని మాట్లాడారు..చదివిన పాఠశాలను చదువు చెప్పిన గురువులను మరచిపోకుండా గుర్తుకు ఉంచుకొని పాఠశాల సౌకర్యార్థం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం..ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్థికంగా బరోసా కల్పించడం అభినందనీయం అని,ప్రతి ఒక్కరు 2001 - 02 పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ,ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందించి విద్యార్థులకు వెన్నంటి ఉండడానికి ముందుకు రావడం అభినందనీయం అన్నారు. పాఠశాల మనది మన అందరిదీ ప్రతి ఒక్కరు ఈ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని,విద్యార్థి భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకోవడం




జరుగుతుంది, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందన్నారు. క్రమశిక్షణతో ఉండి గురువులను గౌరవిస్తూ ,ప్రతి ఒక్కరు కష్టపడి చదివి పాఠశాలకు,గ్రామానికి, తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థాయిలో ఎదగాలని, భవిష్యత్ లో మీరు కూడా చదివిన పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు..పాఠశాల అభివృద్ధికి ఎప్పుడు తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో.2001 - 02 పూర్వ విద్యార్థులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,కూరెళ్ళ జ్ఞానేశ్వర్,ఈద ప్రవీణ్,బొల్లు సైదులు,చెరుకు నరేందర్, ముచ్చపోతుల శ్రవణ్ కుమార్ నారగోని శ్రీశైలం,పాఠశాల చైర్మన్ పందుల ఎల్లమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి,రత్నయ్య,అన్నపురెడ్డి, వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# బంజారుల ఆచార సంప్రదాయాలు చాలా గొప్పవి..!

## బంజారుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### - వచ్చే సంవత్సరం నాటికి బంజారా భవన్ పూర్తి చేస్తాం.- పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి-హుస్నాబాద్ లో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు.

హుస్నాబాద్, మార్చి 11 ప్రజాదర్బార్ ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ, యూనిటీగా ఉండి ఆదర్శంగా నిలుస్తున్న బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని బంజారా భవన్ లో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ బంజారాలతో కలిసి బంజారా సాంప్రదాయం ప్రకారం పూజా కార్యక్రమాల్లో పాల్గొని బంజారాలతో కలిసి బంజారా నృత్యం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ 287 సంవత్సరాల క్రితం అనంతపురం జిల్లాలో జన్మించి బంజారా జాతిని ఏకం చేసిన కారణజన్ముడు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు అని వారి ఆశీషులతో అందరి సంక్షేమనికి కృషిచేస్తానన్నారు. సుమారు 12 కోట్ల మంది బంజారాలు ఎక్కడున్నా ఒకే, భాష, సంస్కృతీ, సంప్రదాయాలను పాటిస్తూ ఐక్యంగా జీవించడం గొప్పవిషయమని అభినందించారు. వచ్చే సంవత్సరం నుండి సంత్ సేవాలాల్ జయంతిని 15 ఫిబ్రవరి రోజే హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అసంపూర్తి గా ఉన్నా బంజారా భవన్ నిర్మానాన్ని పూర్తి చేసే భాద్యత నాదే నని తెలిపారు.



రాజకీయాలకతీతంగా సంఘం ఐక్యతతో సమస్యలను పరిష్కరించుకునుటకు కలిసి రావాలని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం జిల్లా సరిహద్దులను మార్చినప్పుడు హుస్నాబాద్ ప్రాంత ప్రజల కోరిక మేరకు ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా కుల పెద్దలు, బంజారా మహిళలు, బంజారా యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాత్ర సంస్కృతిపై గీతం విద్యార్థులకు అవగాహన

పటాన్ చెరు, మార్చి 11, (ప్రజాదర్బార్): గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్), హైదరాబాదులోని కళలు, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో బుధవారం గాన సంస్కృతి (వాయిస్ కల్చర్)పై హైబ్రిడ్ విధానంలో కార్యశాల నిర్వహించారు. చెన్నైలోని కే.ఎం. మ్యూజిక్ కన్జర్వేటరీ (ఏ.ఆర్. రెహమాన్ ఫౌండేషన్)లోని హిందూస్థానీ మ్యూజిక్ ఫ్యాకల్టీ డాక్టర్ హంబుల్ షైన్ ఈ కార్యశాలలో ప్రధాన శిక్షకుడిగా పాల్గొన్నారు. దీనిని ఆయన ఆన్ లైన్ లో నిర్వహించి, స్వర శిక్షణ యొక్క శాస్త్రీయ, కళాత్మక అంశాలపై విలువైన అంతర్దృష్టులను విద్యార్థులకు అందించారు. ఒక గాయకుడు తమ గొంతును ఉపయోగించే వివిధ స్థాయిలు లేదా శ్రేణులు (రేంజెస్) గొంతు కదలికలు, నాణ్యతలో మార్పులను బట్టి మారతాయని హంబుల్ షైన్ చెప్పారు. ఛాతీ స్వరం (ఛెస్ట్ వాయిస్) తక్కువ స్థాయి స్వరాలు, మధ్యమ స్థాయి, హెచ్చు స్థాయి స్వరాలు (హెడ్ వాయిస్), సాధారణ స్వరాలు (ఫాల్సెట్టో), అత్యంత హెచ్చు స్వరస్థాయి లేదా ఈల వంటి ధ్వని (విజిల్ రిజిస్టర్)లతో సహా వివిధ స్వర స్థాయిల గురించి ఆయన వివరించారు. గాయకులు రాగాలను తగిన స్వర శ్రేణిలో ఎలా సమర్థవంతంగా పాడగలరో తెలుపుతూ, అదే సమయంలో స్వరంలో హెచ్చుతగ్గులు (మాడ్యులేషన్), స్వరాన్ని స్పష్టంగా లేదా దూరం వరకు వినిపించేలా (ప్రొజెక్షన్) చేసే నియంత్రణా పద్ధతులను కూడా ప్రదర్శించారు. ఈ కార్యశాలలో సందర్భాను సారం శైలి (రిజిస్టర్ బ్లెండ్), రెండు అచ్చులు కలిసి ఒకే శబ్దాన్ని పలికే విధానం (వోవల్ బ్లెండ్) వంటి స్వర మిశ్రమ పద్ధతులను కూడా వివరించారు. ఇవి గానంలో శబ్ద సమతుల్యత (టోనల్ బ్యాలెన్స్),



సున్నితమైన పరివర్తనలను సాధించడానికి అవసరమన్నారు. సాంకేతిక అంశాలతో పాటు, గానం యొక్క మానసిక కోణాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. గాత్ర ప్రదర్శనలో మానసిక సంసిద్ధత, నిరీక్షణ, ఏకాగ్రత, భావోద్వేగ సంబంధం యొక్క ప్రాముఖ్యతలను విశదీకరించారు. ఈ కార్యశాల చివర్లో విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకోవడానికి ప్రోత్సహించారు. ఆయన చేసిన ఆచరణాత్మక సూచనలు, ప్రభావవంతమైన స్వర స్థాయిల యొక్క సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు సహాయపడింది. ఈ కార్యశాలను లలిత, ప్రదర్శన కళల విభాగ అధ్యాపకులు ఆనందు మురళి, దర్భా మృదురవళి నిర్వహించి, సమన్వయం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు వృత్తిపరమైన గాత్ర శిక్షణ పద్ధతులకు విలువైన అవగాహనను అందించడమే గాక, సంగీత ప్రదర్శనలో గాత్ర సంస్కృతిపై వారి అవగాహనను పెంచింది.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి

మునుగోడు మార్చి 10 (ప్రజా దర్బార్ ) చదువుకున్న పాఠశాల పై ప్రేమతో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ .. సమాజంలో అసమానతలు మీద అలుపెరగని పోరాటం చేసి మహిళల హక్కుల కోసం విశేష కృషి చేసిన గొప్ప మహనీయురాలు భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మునుగోడు జిల్లా పరిషత్ పాఠశాలకు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాఠశాలలో సౌకర్యార్థం పాఠశాలకు మూడు బీరువాలు మరియు విద్యార్థులు స్టడీ అవర్ లో మైదానంలో కూర్చొని చదువుకోవడానికి ఆరు కార్పెట్లు తమ సొంత వ్యయంతో అందజేశారు.. అడగకముందే పాఠశాలపై ఉన్న ప్రేమతో విద్యార్థులకు సౌకర్యార్థం బీరువాలు,కార్పెట్లు అందజేయడం పట్ల పాఠశాల సిబ్బంది అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.. సర్పంచ్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు.. పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినిలతో కలిసి సర్పంచ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పాఠశాల తరుపున సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు.. మహిళ టీచర్లను,సిబ్బందిని సర్పంచ్ శాలువాలతో సన్మానించారు... పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్, ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి, రత్నయ్య, అన్నపురెడ్డి, వెంకటేశ్వర్లు, బాబురావు, రాజేశ్వర్, మహిళ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# బోనాల పెద్దూర్ ఎద్దుగుట్టపై మల్లన్న పట్నాలు సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళా--చక్రపాణి హాజరు

సిరిసిల్ల టౌన్, మార్చి 11, ప్రజాదర్బార్ : సిరిసిల్ల పట్టణంలోని బోనాల పెద్దూర్ ఎద్దుగుట్టపై ఉన్న శ్రీ మల్లన్న స్వామి ఆలయంలో సంప్రదాయబద్ధంగా పట్నాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళా--చక్రపాణి, తోట ఆగయ్య ఎద్దుగుట్టపై ఉన్న మల్లన్న ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సిరిసిల్లకు చెందిన పలువురు కౌన్సిలర్లు కూడా పాల్గొన్నారు.



## నో స్మోకింగ్ డే సందర్భంగా

# అవగాహన సదస్సు

వరంగల్ ప్రజాదర్బార్ మార్చి11: వరంగల్ రామన్నపేటలోని డాక్టర్,ఏ,రాజేంద్రప్రసాద్ భారతి చాటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే సందర్భంగా సంస్థ కార్యాలయంలో అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ధూమపానం వల్ల శ్వాస సంబంధ వ్యాధుల క్యాన్సర్ అంటే లంగ్ క్యాన్సర్, మౌత్ క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఇసోఫాగస్ క్యాన్సర్, హార్ట్ స్ట్రోక్, స్త్రీలకు ప్రెగ్నెన్సీ సమస్యలు, అంటే ప్రేమేచూర్ బర్త్, లో బర్త్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందనీ అన్నారు. అలాగే ధూమపానం వల్ల చర్మ సమస్యలు, అలాగే అంటే చర్మం పొడి పారడం, ముడతలు చర్మ క్యాన్సర్ , దంత సమస్యలు కూడావచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే ముఖ్యంగా సిగరెట్, బీడీ,చుట్టతాగే వారి కంటే పక్కనుండి ఆ వదిలివేసిన పొగనుపీల్చుడం వల్ల కూడా అనేక సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా చెప్పాలంటే త్రాగే వారి కంటే వదిలేసిన పొగను పక్కనున్న వారు పీల్చడమే వారికే ఎక్కువ ప్రమాదకరంగా ఉంటుంది .కావున త్రాగే వారి పక్క ఉండకుండా అలాగే ప్రజలు కూడా బహిరంగ ప్రదేశంలో త్రాగకుండా ఉండడం అసలు త్రాగకుండా ఉండడం చాలా శ్రేయస్కరం. ప్రభుత్వం వారు ఒకటి గుర్తించాలి అసలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పూర్తిగాక్లోజ్ చేస్తే ఈ ఆవశ్యకత అనేది ఉండదు.ప్రభుత్వం వారు ఎంతో వెచ్చించి పొగ తాగడం హానికరమని అంటున్నారు అంటూ మళ్ళీ మ్యానుఫ్యాక్చరింగ్ వాడికి యూనిట్లకు లైసెన్స్ ఇస్తున్నారు కాబట్టి ప్రభుత్వం అనేది పునరాలోచించి సమూలంగా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ లైసెన్స్ క్లోజు చేస్తే ఈ సమస్య ప్రజల్లో ఇప్పటికి రాదు వారిని ప్రజలను మీరు ఆరోగ్యంగా



ఉండడానికి అవకాశం చేసిన వాళ్ళు అవుతున్నారని విజ్ఞప్తి చేస్తున్నాము. ధూమమపానం మానేయడం వల్ల ప్రయోజనాలు శ్వాసకోశ వ్యవస్థ మెరుగుదల, హృదయ ఆరోగ్యం మెరుగుదలగా, చర్మం జుట్టు ఆరోగ్యంగా మెరుగు పడుతుంది. కొన్ని సూచనలకు గాను ధూమపానం మానేయాలని మీకు మీరుఅని నిశ్చయించుకోండి. ధూమపానానికి బదులుగా మీకు మీరే ప్రత్నాయములు ఏర్పరచుకోండి. ఉదాహరణగా నడక, వ్యాయామం, లేదా మెడిటేషన్ లాంటి చేయండి. దీనివల్ల ఆరోగ్యం కుటుంబం మరియు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. మెడిటేషన్, కౌన్సిలింగ్, గ్రూపు లాంటి లో పాల్గొనండనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్.ఏ.రాజేంద్రప్రసాద్ తోపాటు ఆర్గనైజర్ శ్రవణ్ ,మోహన్ ,రామ శ్రీనివాస్ ,సురేందర్, మహేందర్ తాటి పెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుగుట్ట మల్లన్న స్వామి

# కళ్యాణ మహోత్సవం ఘనంగా

### ప్రత్యేక పూజల్లో పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి పాల్గొన్నారు

సిరిసిల్ల టౌన్, మార్చి 11, ప్రజాదర్బార్ సిరిసిల్ల పట్టణంలోని స్థానిక 8వ వార్డులో ఉన్న ఎద్దుగుట్ట మల్లన్న స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న కళ్యాణ మహోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ పురపాలక సంఘ అధ్యక్షురాలు శ్రీమతి జిందం కళ చక్రపాణి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం నాగవల్లి పట్నాన్ని వీక్షించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ, భక్తుల ఆరాధ్య దైవం అయిన ఎద్దుగుట్ట మల్లన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు, వ్యాపారం తదితర రంగాల్లో అభివృద్ధి సాధించాలని మల్లన్న స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు లింగంపల్లి భాగ్యలక్ష్మి సత్యనారాయణ, దొంతినేని కళ్యాణి అశోక్ రావు, దార్నం అరుణ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,



మాజీ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, లింగంపల్లి సత్యనారాయణ, భూక్య రెడ్డి నాయక్, పెద్దూరు ఫ్యాక్స్ చైర్మన్ జెల్ల కిషన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దిడ్డి శ్రీనివాస్, దొంతినేని అశోక్ రావు, వార్డ్ అధ్యక్షులు దేవయ్య, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, యాదవ సంఘం నాయకులు, సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యలో ఏఐ అవకాశాలు,

# సవాళ్లపై విద్యార్థుల పరిశీలన




చేవెళ్ల, మార్చి 11(ప్రజాదర్బార్): భారత విద్యా వ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ) పాత్రపై చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పరిశోధన నిర్వహించారు. "భారత విద్యా రంగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం" అనే అంశంపై బి.కాం విభాగానికి చెందిన ఆరుగురు విద్యార్థులు సమగ్ర అధ్యయనం చేశారు. ఈ పరిశోధనకు వాణిజ్య విభాగ అధ్యాపకుడు జి. మహేందర్ గౌడ్ మార్గదర్శకత్వం వహించారు. పరిశోధనలో భాగంగా విద్యా రంగంలో ఏఐ ద్వారా కలిగే అవకాశాలు, సవాళ్లు, నైతిక అంశాలు, విధాన పరమైన ప్రభావాలను విద్యార్థులు విశ్లేషించారు. ఏఐ ఆధారిత అడాప్టివ్ లెర్నింగ్ సిస్టమ్స్, చాట్‌బాట్స్, వర్చువల్ ట్యూటర్ల ద్వారా విద్యార్థుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా అభ్యాసాన్ని మెరుగుపరచవచ్చని పరిశోధనలో వెల్లడించారు. గ్రామీణ--పట్టణ విద్యా అంతరాలు, ఉపాధ్యాయుల కొరత, పరిమిత వనరులు వంటి సమస్యలను అధిగమించడంలో ఏఐ సహాయపడగలదని పేర్కొన్నారు. అయితే డేటా గోప్యత, అల్గారిథమ్ పక్షపాతం, డిజిటల్ డివైడ్, ఉపాధ్యాయుల శిక్షణ లోపం వంటి సవాళ్లను కూడా గుర్తించారు.జాతీయ విద్యా విధానం--2020 ప్రకారం సాంకేతికత ఆధారిత విద్యకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, పాఠ్య ప్రణాళికలో ఏఐను భాగం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ మౌలిక వసతులు అభివృద్ధి చేయడం, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం, విద్యార్థుల్లో డిజిటల్ సాక్షరత పెంపొందించడం అవసరమని అభిప్రాయపడ్డారు.ఏఐ ఉపాధ్యాయులను భర్తీ చేయదని, వారికి తోడ్పడే సాధనంగా ఉపయోగపడుతుందని పరిశోధన తేల్చింది. విద్యార్థుల సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించే విధంగా ఏఐను వినియోగించాల్సిన అవసరం ఉందని సూచించారు.

## పంటకు సాగునీరు విడుదల చేయాలని

# రైతుల ధర్నా రాస్తారోకో

### -- నీళ్లు విడుదల చేయకపోతే మరింత ఆందోళన చేస్తాం



రాయపోల్ మార్చి 11 (ప్రజాదర్బార్): కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి రామాయంపేట కెనాల్ ద్వారా వస్తున్న గోదావరి జిల్లాలను తమ గ్రామాలకు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం వీరనగర్ స్టేజి వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి రెండు గంటలపాటు ధర్నా రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. చెరువులు నింపుకోవడానికి కాల్వ ఉన్నప్పటికీ నీళ్లు విడుదల చేయడంలో సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగారెడ్డి పల్లి గ్రామ రైతులు మాట్లాడుతూ చెరువు కింద వేసిన పంటలు ఎండిపోయే దశకు వచ్చాయని రామాయంపేట్ కెనాల్ ద్వారా చెరువు నింపి పంటలను కాపాడాలని గ్రామానికి చెందిన రైతులు వాపోయారు. లింగారెడ్డిపల్లి. అంకిరెడ్డిపల్లి. రాంసాగర్ తదితర గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్య లో తరలివచ్చి తమకు పంట పొలాలకు నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. తలాపున కెనాల్ ఉన్నప్పటికీ తమ చెరువులోకి నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని ఆయా గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి వరి నాట్లు వేసినప్పటికీ చెరువుల్లో నీరు ఇంకిపోవడంతో ఆయకట్టు కింద ఉన్న వరి పంట పొలాలు ఎండిపోయే దశకు వస్తున్నాయని.దీంతో అధికారులు ముందస్తు చేయాలని లేనిపక్షంలో తాము రోడ్డుపై ఆందోళన విరమించి ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. దీంతో రైతుల ఆందోళన తెలుసుకున్న రాయపోలు ఎస్సై మానస అక్కడికి చేరుకొని రైతులను సముదాయించారు. అయినప్పటికీ వారు వినిపించుకోకుండా ఆందోళన చేశారు. ఎస్సై మానస రైతులతో మాట్లాడుతూ సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన నిర్మించారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల రైతులు. లింగారెడ్డి పల్లి సర్పంచ్ స్వామి. ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి మున్సిపల్ చైర్ పర్సన్ విజయ.

బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. వేసవికాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని బాన్సువాడ మున్సిపల్ చైర్ పర్సన్ విజయ కాసులవర్ అన్నారు. బుధవారం బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన నూతన పాలకవర్గం ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ విజయ మాట్లాడుతూ మున్సిపాలిటీ 19 వార్డులలో కౌన్సిలర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్పర్సన్ పేర్కొన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను స్థానిక వార్డ్ ఆఫీసర్ల సహాయంతో పారిశుద్ధ్యం, వీధి దీపాలు తాగునీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా శుద్ధమైన తాగునీటిని అందించాలని తెలిపారు. నీటి ట్యాంకులు, పైప్ లైన్ లీకేజీలు సమస్యలను తక్షణమే పరిష్కరించి నీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. బాన్సువాడ పట్టణ సుందరీకరణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు.



పట్టణంలో పలు అభివృద్ధి పనుల కోసం రూ.15 కోట్లు మంజూరయ్యాయన్నారు. రూ రెండు కోట్లతో బీటీ రోడ్డు, ఇతర పనులు జరుగుతున్నాయన్నారు. మిగిలిన పనులు త్వరలోనే టెండర్ ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ చెత్తను ఎక్కడ అంటే అక్కడ పారేయకుండా మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు వేయాలన్నారు. స్వచ్ఛ బాన్సువాడ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేష్మ, మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి, ఏఈ జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శారద, దత్త రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, మార్చి 11(ప్రజాదర్బార్) ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షుడు వంజరీ ప్రవీణ్ కరిప ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు కుటుంబం, సమాజం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి, గొల్లురి అంజయ్య, స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం సర్వరోగాలు

# నయం- బంగ్లా ఆంజనేయరెడ్డి



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి11(ప్రజాదర్బార్) శ్వాస మీద ధ్యాస అనే ధ్యానం సర్వ రోగాలను నయం చేస్తుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి అన్నారు. తలనొప్పి నుంచి క్యాన్సర్ లాంటి జబ్బులు కూడా నయం అవుతాయని ఆయన అన్నారు. బుధవారం నాడు వికారాబాద్ లోని కొత్రేపల్లి, బురాన్ పల్లి, బురానపల్లి తండా, శ్రీరాంనగర్ తండా, అనంతగిరిపల్లి గ్రామాల్లో విద్యార్థులకు ,ప్రజలకు ధ్యానం పై అవగాహన కల్పించారు. యుక్త వయసులోనే సంభవిస్తున్న గుండె జబ్బులు రాకుండా ధ్యానం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. బిపి షుగర్ వ్యాధులను కూడా నయం చేస్తుందని ఆయన అన్నారు. నిత్యజీవితంలో ఒత్తిడి నుంచి బయటపడవచ్చు అని ఆయన అన్నారు. ధ్యానం చేయడం దినచర్యగా మార్చుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు 15 నిమిషాల పాటు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత జ్ఞాపకశక్తి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు.పరీక్ష ల సమయం లో భయం ఉండదని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి, గుండం శైలజ, సుభద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

3వ అంతస్తు, బిల్డింగ్ నెం: 306, మిలీనియం బిజినెస్ పార్క్, రమదా హోటల్ ఎదురుగా, TTC ఇండస్ట్రియల్ ఏరియా,సెక్టార్ - 2, మహాపే, నవీ ముంబై - 400705, ఫోన్ నెం.: 0912249116300

**బంగారు ఆభరణాల కోసం తుది వేలం మరియు విక్రయ నోటీసు**

రుణగ్రహీత(లు) (వీరి వివరాలు ఇక్కడ దిగువ పట్టికలో అందించబడ్డాయి), ప్రత్యేకించి, మరియు సాధారణంగా ప్రజలకు, దిగువ పేర్కొన్న ఖాతాల గడువు మీరిపోయిందని మరియు రుణగ్రహీతలు/ఖాతా హోల్డర్లు ప్రతిస్పందించలేదని/దీనికి కట్టుబడి ఉండరని దీని ద్వారా తెలియజేయడం జరిగింది. రుణగ్రహీత (లు) సంతకం చేసిన/ అంగీకరించిన దిగువ పేర్కొన్న రుణానికి సంబంధించి పత్రాల ప్రకారం రుణగ్రహీతను అతని/ఆమె/వారి బకాయిలను క్లియర్ చేయమని అభ్యర్థిస్తూ HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("కంపెనీ") పంపిన కమ్యూనికేషన్ మరియు నోటీసు (అటువంటివి పత్రాలు, సమిష్టిగా "రుణ ఒప్పందం") మరియు దాని పరంగా డిఫాల్ట్ చేయబడింది. కంపెనీ తన హక్కులను ప్రతిజ్ఞగా అమలు చేయాలని నిర్ణయించుకుంది, అందువల్ల కంపెనీకి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను విక్రయించడం మరియు యాజమాన్యంలోని బకాయిలను తిరిగి పొందడం కోసం రుణానికి హామీగా వాటిని బహిరంగ వేలం వేయాలని నిర్ణయించింది. కంపెనీకి రుణగ్రహీత(లు) ద్వారా. దిగువ పట్టికలో పేర్కొన్న తేదీ మరియు శాఖలలో **19-03-2026** న / తర్వాత HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క దిగువ పేర్కొన్న స్థానిక శాఖలో ఉదయం **11.00** గంటల నుండి వేలం నిర్వహించబడుతుంది-

| రుణ. నం | వినియోగదారుని పేరు | రుణం తేదీ | గడువు ముగిసిన మొత్తం | శాఖ పేరు |
|---|---|---|---|---|
| 66390580 | రుంకు వెంకటరావు | 04-06-2025 | 19594 | హైదరాబాద్-శ్రీనగర్ కాలనీ |
| 65991858 | అమీర్ గూడెం సాయిరాం | 26-05-2025 | 30133 | హైదరాబాద్-శ్రీనగర్ కాలనీ |
| 72561824 | వై వెంకట్రావు | 17-10-2025 | 85682 | హైదరాబాద్-దిల్ సుఖ్ నగర్ |
| 65796172 | సామంతుల సత్యవెంకట గంగాధర్ | 22-05-2025 | 16755 | హైదరాబాద్-కూకట్‌పల్లి |
| 66197679 | వాసకే చిరంజీవి | 31-05-2025 | 6782 | హైదరాబాద్-కూకట్‌పల్లి |
| 72168749 | మల్లేపల్లి లత | 09-10-2025 | 24663 | హైదరాబాద్-ఆర్టీసీ ఎక్స్ రోడ్ |
| 67398017 | మహ్మద్ ఆసిఫాలీ | 26-06-2025 | 5659 | కరీంనగర్ |
| 71714189 | బోయపల్లి సాయికుమార్ | 06-10-2025 | 9318 | నల్గొండ |
| 72170916 | బోయపల్లి సాయికుమార్ | 10-10-2025 | 9369 | నల్గొండ |
| 67753160 | సకాని ప్రవీణ్ కుమార్ | 04-07-2025 | 51089 | సూర్యాపేట |
| 72356294 | పొన్నంబెల్ షాబిన్ | 13-10-2025 | 16856 | సూర్యాపేట |
| 72575830 | యల్లావుల పద్మ | 17-10-2025 | 29455 | సూర్యాపేట |
| 70236192 | బ్రహ్మాండ్లపల్లి సంతోష్ కుమార్ | 30-08-2025 | 83996 | సూర్యాపేట |
| 62583265 | మోటం కోమల | 13-03-2025 | 19841 | వరంగల్ |

వేలం "ఎక్కడ ఉందో అలాగే" మరియు "అది అలాగే ఉంది" అనే ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు కంపెనీ ఆ బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా మూల్యాంకనానికి సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వడం లేదు మరియు ఇవ్వదు. బిడ్ వేసే ముందు ఆ బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా మూల్యాంకనం గురించి ధృవీకరించడం, పరిశీలించడం మరియు తమను తాము సంతృప్తి పరచుకోవడం సంభావ్య కొనుగోలుదారుడి ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత మరియు అటువంటి ప్రయోజనం కోసం సంభావ్య కొనుగోలుదారులు వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి **45** నిమిషాల ముందు నిపుణుల సలహాతో లేదా లేకుండా వారి స్వంత ఖర్చు మరియు ఖర్చుతో మరియు పైన పేర్కొన్న చిరునామాలో బంగారు ఆభరణాలను పరిశీలించవచ్చు. ఈ విషయంలో కంపెనీ నిర్ణయించడానికి తగిన కనీస రిజర్వ్ ధరకు అన్ని బిడ్‌లు లోబడి ఉంటాయి. అటువంటి వేలం ప్రకారం వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఏదైనా ఉంటే) కంపెనీ స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే మరిన్ని నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది.

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత(లు) వేలానికి ముందే తన వ్యక్తిగత రుణ ఖాతాలో రుణ ఒప్పందం ప్రకారం కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాన్ని పూర్తిగా చెల్లిస్తే, ఆ రుణాన్ని పొందే తాకట్టు పెట్టిన ఆభరణాలను తదుపరి నోటీసు లేకుండానే వేలం నుండి ఉపసంహరించుకోవచ్చు. ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలం ప్రక్రియను వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించడం కంపెనీ యొక్క దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి యొక్క పూర్తి విచక్షణాధికారం అని దయచేసి గమనించండి.

స్థలం: తెలంగాణ

తేదీ: 12-03-2026

అధీకృత అధికారి

(HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్)

# వీధి వ్యాపారం అగమ్యగొచనం

## - జీవనాధారమే అయినా అస్థిర జీవితం మౌలిక సదుపాయాల కొరత
## నిబంధనల పేరట మున్సిపల్ సిబ్బంది ట్రాఫిక్ పోలీసుల వేధింపులు



ప్రజాదర్బార్ కరీంనగర్ టౌన్ : నగరంలో వీధి వ్యాపారుల పరిస్థితి అగమ్యగొచనంగా మారింది అధిక వడ్డీ కీ అప్పులు తెచ్చి,అరువుతో తెచ్చిన సామాగ్రిని అరకొర సౌకర్యాలతో విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటున్న కరీంనగర్ నగరంలో, రోడ్ల పక్కన వ్యాపారం చేసుకునే పేదల బతుకులు మాత్రం చీకట్లోనే మగ్గుతున్నాయి. పార్లమెంటు ఆమోదించిన వీధి వ్యాపారుల (జీవనోపాధి రక్షణ మరియు క్రమబద్ధీకరణ) చట్టం – 2014 కాగితాలకే పరిమితమైంది. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల ఉదాసీనతతో వేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది.?కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల హక్కులను కాపాడుతూ చట్టం తెచ్చినప్పటికీ, కరీంనగర్ నగరపాలక సంస్థలో అది అమలు కావడం లేదు కరీంనగర్ నగర పరిధిలో కొత్తగా ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు నిర్మించేందుకు గత ప్రభుత్వం లో పాలకవర్గం చర్యలు చేపట్టింది అందులో భాగంగా నగరంలో నాలుగు చోట్ల సమీకృత మార్కెట్లు నిర్మించేందుకు నిధులు కేటాయించారు పద్మ నగర్ మార్కెట్ పూర్తయి ప్రారంభోత్సవం చేయగా,మిగతా మూడు చోట్ల నిర్మాణాలు నత్త నడకన సాగుతున్నాయి ప్రధాన కూరగాయల మార్కెట్లో స్థలం లేకపోవడంతో వ్యాపారులు రోడ్లమీద విక్రయిస్తున్నారు నగరంలో వీధి వ్యాపారుల కోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా, నేటికీ ఆ ఊసే లేదు.ఎంతమంది వ్యాపారులు ఉన్నారు? ఎక్కడెక్కడ వ్యాపారాలు చేసుకుంటున్నారు? అనే డేటా సక్రమంగా లేకపోవడంతో గుర్తింపు కార్డుల జారీలో జాప్యం జరుగుతోంది. చట్టం ప్రకారం సర్వే పూర్తి చేసి, గుర్తింపు కార్డులు జారీ చేసే వరకు వ్యాపారులను తొలగించకూడదు. కానీ, ట్రాఫిక్ సాకుతో మున్సిపల్ అధికారులు తరచూ తోపుడు బండ్లను స్వాధీనం చేసుకోవడం, జరిమానాలు విధించడంతో వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారుకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం స్వనిధి పథకం అమలులోనూ కరీంనగర్ వెనుకబడే ఉంది. వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చినప్పటికీ, కేవలం కొద్దిమందికి మాత్రమే లోన్లు మంజూరవుతున్నాయి బ్యాంకుల మెలికలు, సిబిల్ స్కోర్ సాకుతో ఇతర సాంకేతిక కారణాలతో బ్యాంకులు చిరువ్యాపారులను తమ చుట్టూ తిప్పుకుంటున్నాయి ఒకవైపు ధరల పెరుగుదల, మరోవైపు అధికారులు విక్రయ సామాగ్రిని ఎప్పుడు ఎత్తుకెళ్తారో తెలియని భయం నెలకొంది. పొద్దున్నే అప్పు తెచ్చి సరుకు కొనుక్కుంటాం , సాయంత్రానికి మున్సిపల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ వాహనం వచ్చి మా సామాగ్రిని జప్తు చేస్తే మా పరిస్థితి ఏంటి అని ఒక పూల వ్యాపారి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఇప్పటికైనా మున్సిపల్ యంత్రాంగం మేల్కొని, 2014 చట్టం ప్రకారం టౌన్ వెండింగ్ కమిటీలను బలోపేతం చేసి, వెంటనే గుర్తింపు కార్డులు ఇచ్చి, పీఎం స్వనిధి రుణాలు అందేలా చూడాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక
# తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



బాన్సువాడ : నసురుల్లాబాద్ : మార్చి 11: ప్రజాదర్బార్.నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో కొనసాగుతున్న హన్మజి పెట్, కొనాపూర్ ఎస్టి బాలికల గురుకుల పాఠశాలతో, పాటు నాచుపల్లి మినీ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. హాజరు పట్టిక ,పలు రికార్డులను, కిచెన్ షెడ్లను విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, బోధన విధానం, మౌలిక వసతుల పరిస్థితిపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే వంటశాలలో తయారవుతున్న ఆహారాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల్సిందిగా సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, శుభ్రత, హాస్టల్ పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, వసతి సౌకర్యాల గురించి తెలుసుకున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. చదువులో ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ నసురుల్లాబాద్ తహసీల్దార్ సువర్ణ, ప్రిన్సిపాల్ శ్యామల దేవి, ఆర్ఐ వెంకటస్వామి పాల్గొన్నారు.

## ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సిబ్బందితో కలిసి గ్రామ వాటర్ ట్యాంక్ శుభ్రపరిచిన సర్పంచ్



మర్రిగూడ, మార్చి 11 -- ప్రజాదర్బార్:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం మర్రిగూడ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ లపంగి నర్సింహ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రధాన వాటర్ ట్యాంక్‌ను స్వయంగా శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ట్యాంక్ శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ లపంగి నర్సింహ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా కాపాడాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త సేకరణ వాహనానికి అందించాలని కోరారు. చెత్తను సక్రమంగా నిర్వహించడం ద్వారా వ్యాధులు వ్యాపించకుండా నివారించవచ్చని తెలిపారు.అలాగే గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు సహకరిస్తే గ్రామాన్ని పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నజీరా, వార్డు సభ్యులు లపంగి మహేందర్, యువజన నాయకులు వడ్డే లోకేష్, లపంగి విజయ్ కుమార్, పారిశుద్ధ్య సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం ప్రసన్న కు దాతలు ఆర్థిక సహాయం



మద్దూర్: మండల్ మార్చి 11 (ప్రజా దర్బార్) (మద్దూరు): మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన హన్మంతు అనిత, తల్లిదండ్రులకు, చిన్నారి ప్రసన్న, పుట్టినప్పటి నుంచి, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి ప్రసన్నకు వైద్యం కొరకు, రేణివట్ల, మున్సిపాలిటీ కౌన్సిలర్ గడ్డమీది గోవిందు, 30 వేల రూపాయల చెక్కును చిన్నారి ప్రసన్న తండ్రికి అందజేశారు, అలాగే చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన, మాజీ సర్పంచ్ అనిత అనిమిరెడ్డి, 30 వేల రూపాయల చెక్కును అందజేశారు మరియు కొత్తపల్లి మండల్ అల్లిపూర్ గ్రామానికి చెందిన కావలి కృష్ణయ్య 2000 రూపాయలు నగదు అందజేశారు, చిన్నారికి తన వంతు ఆర్థిక సాయం అందచేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు ఆర్థిక సహాయం అందజేసిన దాతలకు చెన్నారెడ్డిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, ఇలాంటి వాళ్లు మరెందరు వచ్చి చిన్నారి ప్రసన్నకు వైద్యం కోసం ఆర్థిక సాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు,

## విద్యార్థులకు చెస్ బోర్డు లు పంపిణీ



జగిత్యాల, మార్చి11,(ప్రజాదర్బార్) జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హైస్కూల్ లోగ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ ,చెస్ నెట్వర్క్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యేముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చెస్ బోర్డు లు పంపిణీ చేశారు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్ అరవ లక్ష్మీ ,ప్రిన్సిపాల్ చంద్ర కళ్యాణిఖ అధ్యక్షులు బోయిన్పల్లి ఆనంద్ రావు,అమర్నాథ్ రెడ్డి,చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్,గ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ అధ్యక్షుడు గంద్ర వెంకటరమణ రావు,కో ఆర్డినేటర్ సురేష్,వేణు గోపాల్ రావు,కొలగాని సత్యం,మాజీ కో ఆప్షన్ సభ్యులుశ్రీనివాస్,రిటైర్డ్ ఏం ఈ ఓ నారాయణ,రహీమ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంకుషాపూర్‌లో మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ



తంగళ్ళపల్లి, మార్చ్ 11(ప్రజా దర్బార్): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం అంకుషాపూర్ గ్రామంలో మహిళా సమాఖ్య భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ భవనం ఈజీఎస్ నిధులతో నిర్మించబడనుంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంత శ్రీనివాస్ రెడ్డి పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సభ్యులు మరియు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. మహిళల అభివృద్ధికి ఈ భవనం ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు సావనపల్లి బాలయ్య, రోడ్ల సుకన్య, రేగుల రాజు, క్యారం పరుశురాములు, ముద ముత్తయ్య, బొనుగాని జమున, రేగుల రేఖ, కంకణాల లక్ష్మణ్, సంధవిని అంజయ్య, గర్రెపల్లి సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరకాల వైద్యుడికి అరుదైన గౌరవం...



పరకాల ప్రజాదర్బార్ మార్చి11: పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యుడు డా.సాదు రోహిత్‌కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని స్ఫూర్తి సొసైటీ ఆధ్వర్యంలో ప్రదానం చేసే "భారతీయ నంది అవార్డు"ను ఆయన అందుకున్నారు. కరోనా సమయంలో ప్రజలకు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేసినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు.పరకాల పట్టణంతో పాటు శాయంపేట,రేగొండ, నడికూడ, మొగుళ్లపల్లి మండలాల్లో ప్రజలకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందిన డా.రోహిత్ సాదుకు ఈ అవార్డు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న ఆయనకు ఈ గౌరవం దక్కడం గర్వకారణమని పలువురు అభినందించారు.

## జాలగూడలో విద్యుత్ సమస్యపై గ్రామస్తుల వినతి

చేవెళ్ల, మార్చి 11(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మండలం అల్లవాడ అనుబంధ గ్రామమైన జాలగూడలో తీవ్రంగా ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు బుధవారం విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో విద్యుత్ వైర్లు, స్తంభాలు ఒరిగిపోయిన పరిస్థితి నెలకొనడంతో పాటు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు.గ్రామంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల గృహ వినియోగం, వ్యవసాయ పనులు కూడా ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు, స్తంభాలను వెంటనే మరమ్మతు చేసి విద్యుత్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని గ్రామస్తులు అధికారులను కోరారు.గ్రామస్తుల సమస్యను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తిరుమల గుట్ట జాతర ఉత్సవాలు ప్రారంభం



ప్రజాదర్బార్, యాచారం, మార్చి 11: యాచారం మండల కేంద్రంలో తిరుమల గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయని గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి శనివారం వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయని నేడు గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయం నుండి తిరుమల గుట్ట పైకి ఉత్సవ మూర్తి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వస్తామని, రేపు శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలుమంగా పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ వేడుకలు జరగనున్నాయని, అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని అదేవిధంగా రేపు ఉదయం కొండపైన రథోత్సవ కార్యక్రమం అనంతరం స్వామి వారి విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా గ్రామంలోకి ప్రవేశం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కావున భక్తులంతా రేపు కళ్యాణ మహోత్సవానికి తలంబ్రాల బియ్యాన్ని కొండపైకి స్వయంగా తీసుకొని రావాలని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కౌన్సిలర్ డిమాండ్.



అయిజ మార్చి 11 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అయిజ-గద్వాల్ రోడ్డు సర్వే నంబర్ 65 గల సీలింగ్ భూమిని అగ్నిమాపక ఫైర్ స్టేషన్‌కు కేటాయించాలని 4వ వార్డు కౌన్సిలర్ జ్యోతి డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం పేదలకు 7 ఎకరాల సీలింగ్ భూమిని కేటాయించినప్పటికీ, కొందరు పేదలు మాత్రమే కొద్దిపాటి కబ్జాలో ఉన్నారు. మిగిలిన భూమిని రియల్ ఎస్టేట్ దళారులు ఆక్రమించి, ఇతరులకు అమ్ము తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ భూమిపై ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తే, మున్సిపాలిటీ ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో అగ్ని ప్రమాదాల నుంచి ఆస్తి నష్టాల ను నివారించవచ్చని కౌన్సిలర్ జ్యోతి స్పష్టం చేశారు.ఈ విషయంపై మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్‌గారు, వైస్ చైర్మన్ మాల నర్సింహులు గారు, కమిషనర్ సైదు లు గారికి విన్నతి పత్రం అందజేశారు.

## ఘనంగా వీడ్కోలు సంబరాలు

దండేపల్లి, మార్చి 11(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం వెల్గనూరు ఉన్నత పాఠశాలలో బుధవారం 10 వ తరగతి విద్యార్థులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఐదేళ్లు ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థులు తామ ఐదేళ్ల అనుబంధాన్ని. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఉన్న బంధాన్ని గుర్తుతెచ్చుకొని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.


ఫారం నెం. INC-26

కంపెనీల (ఇన్కార్పొరేషన్) నియమాలు, 2014లోని నియమం 30 ప్రకారంరి
(కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన)

కేంద్ర ప్రభుత్వానికి ముందు
(ప్రాంతీయ డైరెక్టర్, దక్షిణ తూర్పు ప్రాంతం)

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్కార్పొరేషన్) నియమాలు, 2014 లోని నియమం 30లోని సబ్-రూల్ (5)లోని క్లాజ్ (ఎ)
విషయంలో మరియు

మీనాక్షి ఎనర్జీ లిమిటెడ్
(CIN: U40101TG1996PLC054239)

విషయంలో ఫ్లాట్ నెం.102, మారుతి నివాస్, గ్రీన్ ఫీల్డ్స్, అమీన్‌పూర్, మెదక్, రామచంద్రపురం, హైదరాబాద్, తెలంగాణ-502032

......దరఖాస్తుదారు కంపెనీ

ఫిబ్రవరి 26, 2026న జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం, కంపెనీ తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" నుండి "మహారాష్ట్ర రాష్ట్రం" గా మార్చడానికి వీలుగా, కంపెనీ అసోసియేషన్ మెమోరాండం మార్పును ధృవీకరించాలని కోరుతూ, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి (ప్రాంతీయ డైరెక్టర్‌కు అప్పగించబడిన అధికారం) దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తుదారు కంపెనీ ప్రతిపాదిస్తున్నట్లు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసు యొక్క ప్రతిపాదిత మార్పు వల్ల ఎవరి ఆసక్తి ప్రభావితమవుతుందో ఆ వ్యక్తి MCA-21 పోర్టల్ (www.mca.gov.in) లో పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారమ్ లేదా డెలివరీకి కారణం దాఖలు చేయడం ద్వారా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ప్రాంతీయ డైరెక్టర్, సౌత్ ఈస్టర్న్ రీజియన్ చిరునామా, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టియన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణకు అఫిడవిట్ ద్వారా మద్దతు ఇచ్చిన అభ్యంతరాలను ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 14 (పద్నాలుగు రోజులు) లోపు, దరఖాస్తుదారు కంపెనీకి దాని రిజిస్టర్డ్ ఆఫీసులో క్రింద పేర్కొన్న చిరునామాలో ఉన్న కాపీతో అందజేయవచ్చు:

"ఫ్లాట్ నెం.102, మారుతి నివాస్, గ్రీన్ ఫీల్డ్స్, అమీన్‌పూర్, మెదక్, రామచంద్రపురం, హైదరాబాద్, తెలంగాణ-502032"

దరఖాస్తుదారు మీనాక్షి ఎనర్జీ లిమిటెడ్ తరపున
Sd/-
బిను రాఫెల్ కోలెంచెరీ బేబీ
మొత్తం సమయ డైరెక్టర్
DIN: 11472840

తేదీ: 10.03.2026
స్థలం: నెల్లూరు

## రాఘవేందర్ హాస్పిటల్ ఫౌండర్ ఆధ్వర్యంలో ఐతోలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు భోజనశాల నిర్మాణం

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 11 (ప్రజా దర్బార్ ) నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం లని ఐతోల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అవసరనిమిత్తం భోజనశాల ఎనిమిది లక్షల ఖర్చుతో ఉచితంగా నిర్మించను జరిగిందని రాఘవేంద్ర హాస్పిటల్స్ ఫౌండర్ డాక్టర్ రాధిక లక్ష్మారెడ్డి వారు వారి తండ్రి కీర్తిశేషులు సత్తవరం శ్రీనివాస్ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా నిర్మించి ప్రారంభించినారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య. ఉపసర్పంచ్ లక్ష్మీ. గ్రామ పూజారిహరికృష్ణ. గ్రామపెద్దలునర్సిం హ్మారెడ్డి. లక్ష్మయ్య. రాంరెడ్డి. తిరుపతిరెడ్డి. రాంకిషన్. అఖిల్. శివాజీ పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల అభివృద్ధి



వెల్దండ: మర్చి 11( ప్రజాదర్బార్) రాష్ట్ర ప్రభుత్వం నిర్వ హిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని కమటోనిపల్లి సర్పంచ్ కమటం మమత లక్ష్మణస్వామి అన్నా రు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సర్పంచ్ మమత లక్ష్మణ స్వామి ఆధ్వర్యంలో వీధులను మురికి కాలువల ను శుభ్రం చేశారు. వాటర్ ట్యాంకులను శుభ్రప రిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు.. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామంలో అనేక సమ స్యలను పరిష్కరించే అవకాశం దొరికిందని అన్నారు. విడతలవారీగా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ శివ కుమార్ గ్రామ కార్యదర్శి ఫయాజ్ గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఈ టి శ్రీధర్ రెడ్డి దశదినకర్మలో పాల్గొని. టాస్కో చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నివాళులు



ఆమనగల్ ప్రతినిధి మార్చి 11 ప్రజా దర్బార్. పోలే పల్లి గ్రామ వాసులు ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో సంవత్సరాలు సేవలు చేసినటు శ్రీధర్ రెడ్డి దిశకర్మలో పాల్గొన్న ఉప సర్పంచ్ కళ్ళు బుచ్చిరెడ్డి సుఖ జీవన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి హైదరాబాదులోనే ప్రముఖ హోటల్లో చేసిన దశదినకర్మ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

## మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి సర్పంచ్ లావణ్య

బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని హన్మజిపెట్ గ్రామ సర్పంచ్ ఏ. లావణ్య వెంక గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం బాన్సువాడ మండలం పరిధిలోని హన్మజిపెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ విద్య, వైద్యులతో కలిసి గ్రామ సర్పంచ్ లావణ్య వెంక గౌడ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో ప్రత్యేక నిపుణులు గైనకాలజిస్ట్, జనరల్ మెడిసిన్, దంత, పిల్లల, కంటి, ఆర్థోపెడిక్ పలు విభాగాల వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏ. లావణ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉప సర్పంచ్ బాబు నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న, వైద్యులు అనిల్ కుమార్, చంద్రశేఖర్, కే శిరీష, కే రమ్య, అశోక్ రెడ్డి, ధరావత్ దేవేందర్, హెచ్ఓ రవి, సూపర్వైజర్ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,11, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణేష్ నగర్ పరిధిలోని పద్మనగర్ ఫేస్ -1, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అకోడే. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం, వారి సమక్షంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణి చేసారు . ఈ కార్యక్రమంలో, డీసీసీ మహిళ అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కె .ఎమ్ గౌరీష్, డివిజన్ అధ్యక్షులు ఎండి .జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నే



రాజు, బేకు శ్రీనివాస్, బుయ్యని శివ కుమార్, కయ్యుమ్, జెస్సి పాల్, ప్రదీప్, కుమార్, ప్రవీణ్, సురేందర్, రమేష్, అక్బర్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సుజాత, సుజాత యాదవ్, అరుణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని పట్టణంగా నర్సంపేటను తీర్చిదిద్దుతాం

### - చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్-వార్డు కౌన్సిలర్లతో వార్డుల్లో పర్యటన

నర్సంపేట (ప్రజాదర్బార్)11 మార్చి :సమస్యలు లేని పట్టణంగా నర్సంపేట మున్సిపాలిటీని తీర్చిదిద్దుతామని, పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ తెలిపారు. బుధవారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 12, 13వ వార్డుల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్లు ఇస్లావత్ రామ గోపి, భూక్య మాత్రు నాయక్ లతో కలిసి మున్సిపాలిటి ఛైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా లు పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సంపేటను అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని అన్నారు. అధికారులు మరియు సిబ్బంది వార్డుల్లో ఏ సమస్య ఉన్న వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించడం జరిగింది. 4వ వార్డు కౌన్సిలరు పున్నం



నరసింహారెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీను, వార్డు ఆఫీసర్ అశోక్, హర్షవర్ధన్, యాకూబ్, రహీం పాషా, సీనియర్ నాయకుడు మిడిమాలపు దామోదర్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం సంతోష్, గుళ్ళ ప్రదీప్, ఆకుల నాగరాజు, భూస నర్సయ్య, జెల్ల రాజు, పొన్నం కృష్ణమూర్తి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించాలి -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 11 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్లో ఐడిఓసి సమావే శపు మందిరంలో జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 69 మందికి లైసెన్స్ పంపిణీ కార్యక్ర మానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. ఇప్పటికే సర్వేకు సంబంధిం చిన సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రైవేటు భూములతో పాటు నక్ష లేని గ్రామాలకు సర్వే చేయవచ్చన్నారు. ప్రభుత్వం నిర్దే శించిన ప్రకారం ప్రైవేట్ సర్వేయ ర్లకు పారితోషికం చెల్లించబడు తుందని తెలిపారు. ఆయా భూ ముల బౌండరీల సర్వేకు, ఇతర పనులకై దరఖాస్తు చేసుకున్న పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధన లను అనుస రించి సర్వే చేయాలని ఆదేశిం చారు. భవిష్యత్తులో ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ క్రమబద్ధీకరణకు కూడా లైసెన్స్ సర్వేయర్ల సేవలను ప్రభు త్వం వినియో గించుకునే అవకాశం ఉందన్నారు. లైసెన్సు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించిన అవ కాశాన్ని సద్విని యోగం చేసుకో వాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపు నిచ్చారు. అనంతరం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన వారందరికీ కలెక్టర్ లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి నూకరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గోవిందు, వివిధ మండలాల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సక్కపల్లి లో దారుణం

## చేతికివచ్చిన పంటను నేలపాలు చేసిన దుండగులు

### 2 లక్షల రూపాయల వరకు పంట నష్టం

నడికూడ ప్రజాధర్బార్ మార్చి11: రేయి అనగా పగలనక ఆరుకాలం కష్టం చేసి చెమటోడ్చి పండించిన పంటను చేతికొచ్చిన మొక్కజొన్న,బబ్బెర పంటలను ధ్వంసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం నడికూడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన ఓదెల కొమురయ్య అదే గ్రామానికి చెందిన సూర రామ్మోహన్ రావు కు సంబంధించిన సర్వే నంబర్ 661 రాయపర్తి శివారు నందుగల భూమిని 1992లో కొనుగోలు చేశారు. ఈ భూమిలో రైతు కొమురయ్య తనకున్న 5 ఎకరాల కాస్తు భూమిలో రెండు ఎకరాలు వరి, మూడు ఎకరాలలో మొక్క జొన్న,బబ్బెర పంటలను పండించగా చేతికొచ్చిన పంటలను కాజీపేట దర్గాకు చెందిన గాజుల రమేష్, రేగొండ మండలం చిన్నకోడెపాక గ్రామానికి చెందిన మామిడి రమేష్ లు సోమవారం అర్ధరాత్రి పంటను ట్రాక్టర్ (రోటివేటర్) సహకారంతో నేలమట్టం చేశారని,రైతు పడుకునే మంచం,ప్లాస్టిక్ పైపులను, యూరియా,డిఏపి బస్తాలు, పరదాలు అన్ని కాల్చి బూడిద చేశారని,తెలిపారు. మరునాడు ఉదయం పంట రూపం చూసిన రైతు కొమురయ్య లబోదిబోమంటూ కన్నీటి పర్యంతం అయ్యా వెంటనే పరకాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బాధితుడు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించి రోధిస్తు నా భూమిని వారి పేరిట దొంగ పత్రాలు సృష్టించి,కొందరు రాజకీయ నాయకుల అండదండలతో పట్టా చేసుకొని తనకు అన్యాయం చేశారని తెలిపారు. గతంలో కూడ మమ్మల్ని బెదిరింపులకు గురిచేశారు. చేతి కొచ్చిన పంటను అక్రమంగా నేలపాలు చేశారు,ఇంకా 15 రోజులైతే కోతకు వచ్చిన మొక్కజొన్న పంటను నేల మట్టం చేశారు.సుమారు రెండు లక్షల రూపాయల వరకు పంట నష్టం జరిగిందని. కుటుంబ సభ్యులు మాకు న్యాయం చేయాలని పత్రికా ముఖంగా వేడుకున్నారు.



## పర్మిషన్ గిర్మిషన్ జాంత నై.. అధికారులతో మాట్లాడుకున్నాం : నిర్మాణదారు



అల్వాల్, మార్చి 11 : అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని సూర్యా నగర్‌లో అనుమతులకు విరుద్ధంగా భవనం నిర్మాణం జరుగుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదుపై ఆరా తీయగా, సంబంధిత గృహ నిర్మాణదారు “పర్మిషన్ గిర్మిషన్ జాంతానై అధికారులతో మాట్లాడుకున్నాం... పర్మిషన్ నిర్మిషన్ జాంతానై అధికారులకు ముడుపులు చెల్లించాం, అంతా వాళ్లే చూసుకుంటారు” అంటూ సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయాన్ని అధికారులు గమనించి, అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఇలాంటి వ్యాఖ్యలు అధికారుల పనితీరుపై అనుమానాలకు తావిస్తాయని, సంబంధిత నిర్మాణాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అండూర్ వార్డుల్లో ‘వుమెన్ ఫర్ ట్రీ’ కార్యక్రమం



జిన్నారం, మార్చి 11 (ప్రజాదర్బార్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని అండూర్ గ్రామంలోని 13, 14 వార్డుల్లో బుధవారం ‘వుమెన్ ఫర్ ట్రీ’ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమృత్ పథకం కింద నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను చురుకుగా భాగస్వామ్యం చేయించారు. ఈ సందర్భంగా ప్రతి మహిళకు ఒక మొక్కను బాధ్యతగా అప్పగిస్తూ, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. మొక్కలను నాటి వాటిని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో మహిళలు ముందుండాలని అధికారులు సూచించారు. అలాగే అండూర్ 13, 14 వార్డుల్లో నగర అభివృద్ధి ప్రణాళికపై స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి చర్చించి చేయాల్సిన అభివృద్ధి పనులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్,మున్సిపల్ కమిషనర్ తిరుపతి, స్థానిక కౌన్సిలర్లు బెలి కృష్ణ, పావని పరమేశ్వర్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైన్స్ షాపుల్లో పర్మినెంట్ కిక్కు జోరు... ఎక్సైజ్ సీఐ మౌనం ఎందుకు?

**- వైన్స్ షాపుల్లో పర్మినెంట్ కిక్కు... ఎక్సైజ్ సీఐకి కనిపించడంలేదా?- నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైన్స్ షాపులు... ఎక్సైజ్ సీఐ మౌనం వెనుక కారణం ఏమిటి?- వైన్స్ షాపుల్లో బహిరంగంగా మద్యం సేవనం... ఎక్సైజ్ సీఐ చర్యలు ఎక్కడ**

పాలేరు మార్చి 11 ప్రజాదర్బార్ న్యూస్ కూసుమంచి, నేలకొండపల్లి మండల కేంద్రంలోని పలు వైన్స్ షాపులు నిబంధనలు పక్కనబెట్టి బహిరంగంగా మద్యం సేవించే కేంద్రాలుగా మారిపోయినా ఎక్సైజ్ శాఖ మాత్రం మౌనం పాటిస్తోందని స్థానికులు తీవ్రంగా ఆరోపిసు న్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్స్ షాపుల వద్ద మద్యం సేవించడం నిషేధం అయినప్పటికీ, చాలా చోట్ల ప్రతిరోజు పర్మినెంట్ కిక్కు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ప్రత్యేకంగా కొన్ని వైన్స్ షాపుల వద్ద బాటిళ్లు కొనుగోలు చేసిన వెంటనే అక్కడే కూర్చొని మద్యం సేవించడం సాధారణంగా మారింది. దీంతో ఆ ప్రాంతాల్లో అశాంతి వాతావరణం నెలకొంటుందని స్థానిక మహిళలు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, ఇళ్ల సమీపంలో కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఇదిలా ఉండగా పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చినా కూడా ఎక్సైజ్ సీఐ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. బెల్ట్ షాపులు, వైన్స్ షాపుల వద్ద మద్యం సేవనంపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వైన్స్ షాపుల వద్ద జరుగుతున్న పర్మినెంట్ కిక్కుపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పరిస్థితి మరింత విషమించవచ్చని వారు హెచ్చరిస్తున్నారు.

**CHANGE OF NAME**

I, Mohammed Mudassir Hussain, son of Mohammed Ashfaque Hussain , residing at 100-A, Gulmohar Park Colony, Serilingampally, Hyderabad - 500019 hereby declare that the name "Mohammad Mudassir Hussain" appearing in my passport is incorrect due to a spelling mistake.

My correct name is "Mohammed Mudassir Hussain". Both names refer to the same person.

Henceforth I shall be known as Mohammed Mudassir Hussain for all purposes.

## తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈద్ కా తోఫా(రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమం

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,11,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అంబెడ్కర్ నగర్‌లోని జామా మసీద్-ఎ-మొహమ్మదియా వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలు (దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక అని అన్నారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, మాజీ కార్పొరేటర్ కె .ఎమ్ గౌరీష్, డివిజన్ అధ్యక్షులు ఎండి .జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నే రాజు, బేకు శ్రీనివాస్,




బుయ్యని శివ కుమార్, కయ్యుమ్, జెస్సి పాల్, ప్రదీప్, కుమార్, ప్రవీణ్, సురేందర్, రమేష్, అక్బర్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సుజాత, సుజాత యాదవ్, అరుణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణపై అవగాహన సదస్సు

### మహిళల భద్రత కు ప్రాధాన్యం, వేధింపులపై డయల్ 100 ఫోన్ చేస్తే బాధితుల ఇంటి నుండే కేసు నమోదు.ఎస్పి. నరసింహ ఐపీఎస్



నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నడిగూడెం మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో సైబర్ నేరాల అవగాహన సదస్సు కు జిల్లా ఎస్పీ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించిందని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చిక్కుకోవద్దని హెచ్చరించారు, డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు, డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రారదోలాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి అని తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు.అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురికా వద్దని,. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి అని రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు,అని ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అని అన్నారు.మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అని పని చేస్తున్న మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. వేధింపులపై డయల్ 100 కు ఫోన్ చేస్తే పోలీసులు బాధితుల ఇంటి వద్దకు వెళ్ళి పిర్యాదు స్వీకరించి బాధితుల ఇంటి వద్దనే కేసు నమోదు చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరిత కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు

## సమన్వయంతో పనిచేసి హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి

### 2026-27సంవత్సరానికి మున్సిపల్ బడ్జెట్ ప్రవేశపెట్టిన అధికారులు- ప్రజా పాలన ప్రజా ప్రణాళిక పై దృష్టి సారించాలి.- నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ మార్చి 11 ప్రజాదర్బార్ మున్సిపల్ బడ్జెట్ ను సద్వినియోగం చేసుకొని హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనీ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ పాలకవర్గం మరియు మున్సిపల్ అధికారులకు సూచించారు.బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపాల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో 2026-2027 మున్సిపల్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. 2026-2027 హుస్నాబాద్ మున్సిపల్ వార్షిక బడ్జెట్ 21కోట్ల88 లక్షల రూపాయల అంచనా రాబడి కాగా 21 కోట్ల 88 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మున్సిపల్ కౌన్సిల్లో ప్రవేశపెట్టగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు చేతులు పైకి ఎత్తి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మున్సిపల్ పాలకవర్గాన్ని ఉద్దేశిసస్తూ మాట్లాడుతూ.. వివిధ రకాలుగా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించి హుస్నాబాద్ పట్టణానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు గౌరవం పెరిగేలా మున్సిపల్ పాలకవర్గం మరియు మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనులు చేయాలని అన్నారు. పట్టణ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను స్థానిక పార్లమెంటు సభ్యులతో కలిసి తీసుకువస్తామని వాటిని పట్టణ అభివృద్ధికి సరిగా ఉపయోగించి, పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా మరియు భవిష్యత్తు తరాలు స్వచ్ఛమైన




వాతావరణంలో జీవించేలా పచ్చదనం, పారిశుధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా నిర్వహించాలని సూచించారు. హుస్నాబాద్ పట్టణానికి చుట్టూ నలభై, యాభై కిలోమీటర్ల దూరంలో ఇతర జిల్లాల కేంద్రాలు ఉన్నాయని విద్యా, వైద్యం, ఆరోగ్యం తదితర అవసరాల కొరకు అక్కడికి వెళ్లకుండా స్థానికంగానే ప్రభుత్వం ఆయా సౌకర్యాలను కల్పిస్తుందని, వాటితో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల వలన స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయని వాటిని పట్టణ ప్రజలు ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు. పట్టణ అభివృద్ధికి వచ్చే బడ్జెట్లో మరింత నిధులు నిధులు పెరిగేలా అవకాశం రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. హుస్నాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ పరీక్షల్లో 46 మెడల్స్ ను సాధించిన శ్రీ గౌతమి స్కూల్

అశ్వారావుపేట మార్చి 11 ప్రజాదర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం లో ఉన్నా శ్రీ గౌతమి స్కూల్ విద్యార్థులు ఒలింపియాడ్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ విశేష ఫలితాలు సాధించారు. ఇంగ్లీష్, సైన్స్ మరియు మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ పరీక్షలను ఈ విద్యాసంస్థ మొదటిసారిగా నిర్వహించగా, విద్యార్థులు విశేషంగా రాణించి మొత్తం 46 గోల్డ్ మెడల్స్ సాధించారు.సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉండే ఒలింపియాడ్ మరియు ఐఐటీ స్థాయి విద్యను గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు అందించే లక్ష్యంతో ఖమ్మం ప్రాంతానికి చెందిన బొటనీ బాలాజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన మార్గదర్శకత్వం అందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పాఠశాల యాజమాన్యం తెలుపుతున్నాయి.ఈ విజయంతో శ్రీ గౌతమి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు వారి తల్లిదండ్రుల్లో ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి




మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని విజయాలు సాధించి విద్యాసంస్థ పేరు మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలిపేలా విద్యార్థులు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## విద్యాసంస్థ పరువు తీసేలా వ్యవహరిస్తే ఉపేక్షించం, గురుకుల ఉపాధ్యాయులు

# బాధ్యతగా విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





వెల్దండ మర్చి 11 (ప్రజాదర్బార్) మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంఘిక గురుకుల పాఠశాలలో బాలికలతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ఆహారపదార్థాలు ప్రతి ఒక్కరికి కడుపునిండా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.స్టోర్ లో సరుకులు చెక్ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని సూచించారు. విద్యార్థులతోఆప్యాయంగా పలకరించి ఆహారం ఎలా ఉంది, రుచిగాఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల సౌకర్యాలు, భౌతిక వసతులు, క్రమశిక్షణ మరియు నిర్వహణ పరిస్థితులను వివరంగా పరిశీలించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, గురుకులాల ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి, విద్యార్థుల విద్యా అభ్యున్నతికి మాత్రమే కృషి చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఇబ్బందులు కలిగించకూడదని, సంస్థ, పాఠశాల పరువు తీసేలా లేదా ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించరాదు అని కలెక్టర్ హెచ్చరించారు. గురుకులాల్లో ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని తక్షణమే ఉన్నతాధికారులు, లేదా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ, నైతిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని, గురుకులాల్లో క్రమశిక్షణ, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు హితవు పలికారు. ఉపాధ్యాయుల అంతర్గత విభేదాల కారణంగా విద్యాసంస్థల పరువు తీయకూడదు అని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే విషయాలను ఎవ్వరూ కల్పించిన ఉపేక్షించబడును కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటీవల కేజీబీవీ లో జరిగిన ఘటనలపై కొంతమందిని ఉద్యోగం నుండి శాశ్వతంగా టర్మినేషన్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి తప్ప రోడ్డుపైకి విద్యార్థులను పంపడమేమిటని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. సమస్యలు ఉంటే బయట పరిష్కరించుకోండి పాఠశాలలో సమస్యలు సృష్టించి విద్యార్థులకు ఆటంకం కలిగించొద్దని కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ఇలాంటి విషయాలపై సహించబోమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్నందున వారి విద్యాభ్యాసం పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంటే కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉన్నత ఆశయాలు సాధించాలి






మునుగోడు మార్చి 11 (ప్రజా దర్బార్) విద్యార్థులు ఉన్నత ఆశయాలు సాధించాలని చీకటిమామిడి సర్పంచ్ జీడిమడ్ల సైదులు అన్నారు. బుధవారం మునుగోడు మండలంలోని చీకటిమామిడి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్వపరిపాలన వలన విద్యార్థులకు పాఠశాల నిర్వహణ బాధ్యతతో పాటు సమాజంలోని వివిధ వ్యవస్థలను ఎలా నిర్వహించాలో అనుభవంలోకి వస్తుందని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఆశయాలను సాధించడానికి ఇది పూర్తి పునాదిగా తోడ్పడుతుందని అన్నారు. కాబట్టి విద్యార్థులు చిన్న స్థాయిలోనే ఉన్నతమైన ఆశయాలను ఏర్పరచుకొని వాటికి అనుగుణంగా లక్ష్యాలు సాధించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా విధులను నిర్వహించారు. ఒక్కరోజు ప్రధానోపాధ్యాయులుగా గండు పవన్ కుమార్, ముఖ్యమంత్రిగా హర్షవర్ధన్, గవర్నర్ గా శ్రీజ, ఎమ్మెల్యేగా అద్విక్, కలెక్టర్ గా శ్రీవల్లి, విద్యాశాఖ మంత్రిగా దీక్షిత, ఆర్జేడిగా శివకృష్ణ, డీఈవోగా అబ్దుల్ రెహమాన్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా భాను ప్రసాద్, సర్పంచ్ గా ఒగ్గు అను, ఉప సర్పంచ్ గా శ్రీనాథ్, అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినం దించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు లు కోటేశ్వరరావు, వార్డు సభ్యులు పాంపాటి విజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, జ్యోతి, యాదమ్మ, నూర్జ హాన్, ధనలక్ష్మి, చంద్రరేఖ, ప్రతిభ,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన సాధికారతకు ఎంట్రప్రెన్యూర్షిప్ మార్గం -- జాతీయ సదస్సులో విశ్లేషణ!!




పాల్వంచ ప్రజాదర్బార్ మార్చి 11: ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల, పాల్వంచలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో 'ఎంపవరింగ్ ట్రైబల్ కమ్యూనిటీస్ త్రూ ఎంట్రప్రెన్యూర్షిప్, ఆపర్చునిటీస్, ఛాలెంజెస్ అండ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. సదస్సు తొలి రోజు నిర్వహించిన ప్రారంభోత్సవ సమావేశానికి ప్రొఫెసర్ పి. పద్మ అధ్యక్షత వహించారు. జాతీయ సదస్సులో ముఖ్య అతిథి మరియు కీనోట్ స్పీకర్‌గా పాల్గొన్న ప్రొఫెసర్ ఆర్. శివరాం ప్రసాద్, డీన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు మాట్లాడుతూ.. గిరిజన సమాజ సాధికారతలో పారిశ్రామిక అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న సహజ వనరులు మరియు స్థానిక నైపుణ్యాలను ఉపయోగించి వ్యాపారాలను అభివృద్ధి చేస్తే ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు మార్కెట్ అవకాశాలను వినియోగించుకోవడం ద్వారా గిరిజన యువత ముందుకు రావాలని ఆయన సూచించారు.రిసోర్స్ పర్సన్‌గా డా. ఎ.ఆర్. సత్యవతి, అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్సార్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ అటానమస్ కళాశాల ఖమ్మం, పాల్గొని గిరిజన సమాజానికి వ్యాపార రంగంలో ఉన్న అవకాశాలు, ఎదురయ్యే సవాళ్లు మరియు స్థిరమైన అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన చర్యలపై విశ్లేషణాత్మక ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రిటైర్డ్ ప్రొఫెసర్ ఎ. వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులు మరియు పరిశోధకులు గిరిజన అభివృద్ధి కోసం వినూత్న వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేయాలని సూచించారు. తదనంతరం నిర్వహించిన సాంకేతిక సమావేశాల్లో డా. ఎస్. రమేష్ మరియు డా. ఎస్. నారాయణ స్వామి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నేలకొండపల్లి, అధ్యక్షతన పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. మొత్తం 15 మంది పరిశోధకులు తమ పత్రాలను సమర్పించారు. పాల్గొన్న ప్రతినిధులు తమ పరిశోధనల ద్వారా గిరిజన సమాజానికి పారిశ్రామిక రంగంలో ఉన్న అవకాశాలు మరియు స్థిరమైన అభివృద్ధి మార్గాలను చర్చించారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి విశేష స్పందన లభించింది. మొత్తం 120 మంది రిజిస్ట్రేషన్ చేసుకొనగా, 95 పూర్తి స్థాయి పరిశోధనా పత్రాలు అందాయి. ఈ పరిశోధనా పత్రాలను ఐ ఎస్ ఎస్ ఎన్ జర్నల్‌లో ప్రచురించడం జరిగింది,ఈ పుస్తకాలను ముఖ్య అతిథి చేతుల మీదుగా వచ్చినటువంటి పార్టిసిపెంట్స్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి సదస్సు కన్వీనర్ పారిల్లి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటగిరి రాంబాబు, కో కన్వీనర్, డి రమేష్, విజయ ప్రసాద్, వెల్కమ్ అడ్రస్ కరీమా, ఓట్ ఆఫ్ థాంక్స్ బి రమేష్ ,రిసెప్షన్ కమిటీ డాక్టర్ టి అరుణకుమారి, డాక్టర్ ఎన్ శ్రీదేవి, నిమిషీ,డాక్టర్ వేముల కామేశ్వరరావు డాక్టర్ కొండలరావుడాక్టర్ పర్వీన్ పొట్లపు శ్రీనివాసరావు విమల దీపిక తేజస్విని లీల వకుల ధర్మారావు టి రమేష్ ఈ శ్రీను బాబ్జి ఖాన్ రాజ్ కుమార్ మరియు ఈ జాతీయ సదస్సు విజయవంతంగా నిర్వహించబడగా, అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందని నిర్వాహకులు తెలిపారు.

# లక్ష్మాపురం గ్రామంలో మురికి కాలువలు నిర్మించేది ఇంకెన్నాళ్ళకో...

## - 50 ఏళ్లుగా ఊరు మొత్తానికి 400 మీటర్ల ఒకటే మురికి కాలువ- మురికి కాలువలు లేక నానా అవస్థలు పడుతున్న గ్రామస్తులు

నాగారం ప్రజాదర్బార్: (మార్చి 11) మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో గత 50 సంవత్సరాలుగా మురికి కాలువలు లేక గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి పసునూరు గ్రామంగా లక్ష్మాపురం ఉన్నప్పుడు ఏఒక్క నాయకుడు పట్టించుకుని ఈ ఊర్లో మురికి కాలువ నిర్మించిన పాపాన పోలేదు. లక్ష్మాపురం గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుండి కూడా ఇప్పటివరకు ఒక మురికి కాలువ నిర్మించలేదు ఈ ఉదంతంతో గ్రామాభివృద్ధిపై పాలకుల చిత్తశుద్ధి కనబడుతుంది. గ్రామంలో వెయ్యి మంది జనాభా ఉండి 620 ఓటర్లు 8 వార్డులు సుమారు 200 కుటుంబాలు ఉన్నాయి. ఊర్లో చిన్న పెద్ద కలిపి 15 బజార్లు ఉన్నాయి.ప్రతి వీధికి ఇరువైపులా మురికి కాలువలు ఉండాలి కానీ లక్ష్మాపురం గ్రామంలో ఏ ఒక్క వీధికి కూడా మురికి కాలువలు లేవు. ఊర్లో ప్రధాన రహదారికి ఆనుకొని 400 మీటర్ల దూరం వరకు ఒకే ఒక మురికి కాలువ ఒక వైపు మాత్రమే ఉన్నది. ఈ ప్రధాన మురికి కాలువ నుండి వచ్చే మురుగు నీరు సైతం ప్రజల ఇళ్ల స్థలాలకు వెళ్లడంతో వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వస్తే డ్రైనేజీ కాల్వలు లేకపోవడంతో, వర్షపు నీరు, మురుగునీరు రోడ్లపైనే నిలిచి, రోడ్లన్నీ బురదమయంగా మారడంతో దోమల వ్యాప్తి చెంది మురికి నీటి వాసన వల్ల స్థానికులు,



ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు వ్యాధుల బారిన పడుతున్నారు. నూతన పాలకవర్గం ఏర్పడి గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో మొదటి ప్రాధాన్యతగా మురికి కాలువలకు నిధులు కేటాయించి మురికి కాలువలు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అందులో భాగంగా ప్రధాన రహదారికి ఇరువైపులా కుంట పద్మ ఇంటి దగ్గర నుండి చెరువు కట్ట వరకు అదేవిధంగా గ్రామంలోని అన్ని వీధులకు ఇరువైపులా మురికి కాలువ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా పాలన హెల్త్ క్యాంప్‌లో వైద్యుల గైర్హాజరు పై ఎమ్మెల్యే జారె ఆగ్రహం

## - మీరు రాలేనప్పుడు నన్ను ఎందుకు పిలిచారు! రోగుల్ని ఎందుకు పిలిచారు?- బాధ్యులపై శాఖ పరమైన చర్యలకు జిల్లా వైద్యశాఖకు ఆదేశాలు

అశ్వారావుపేట మార్చి 10 ప్రజాదర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన హెల్త్ క్యాంప్‌లో వైద్యులు గైర్హాజరు కావడం తీవ్ర వివాదానికి దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించిన ఈ క్యాంప్‌లో ఒక్క డాక్టర్ కూడా హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌కు ఎమ్మెల్యేను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అయితే కార్యక్రమం ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యేకు అక్కడ ఒక్క డాక్టర్ కూడా కనిపించకపోవడంతో పరిస్థితిని చూసి ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో వచ్చిన పలువురు రోగులు వైద్యుల కోసం ఎదురుచూస్తూ ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులపై తీవ్రంగా స్పందించారు. “డాక్టర్లు రాలేనప్పుడు ఎమ్మెల్యేగా నన్ను ఎందుకు ఆహ్వానించారు? రోగులను ఎందుకు పిలిచారు?” అంటూ ఆయన అధికారులను నిలదీశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్లక్ష్యంగా నిర్వహించడం తగదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలు కేవలం కాగితాలపైనే కాకుండా కచ్చితంగా అమలు కావాలని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సేవలు అందించాల్సిన కార్యక్రమాల్లో ఇలాంటి నిర్లక్ష్యం మరలా పునరావృతం కాకూడదని, బాధ్యతగా వ్యవహరించని



వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. హెల్త్ క్యాంప్‌కు వచ్చిన రోగులు కూడా డాక్టర్లు లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించి ప్రజలకు నిజమైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ ఘటనతో దమ్మపేటలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రజా పాలన కార్యక్రమాల అమలులో సమన్వయం లోపిస్తే ప్రజలకు కలిగే ఇబ్బందులు స్పష్టంగా కనిపిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే ఆగ్రహం నేపథ్యంలో జిల్లా వైద్య శాఖ ఈ ఘటనపై ఏ చర్యలు తీసుకుంటుందో అన్నది ఆసక్తిగా మారింది.

# హిట్స్ కాలేజ్ అరాచకాలు - ఫీజులు కట్టిన ఇవ్వని సర్టిఫికేట్ -చన్ గోముల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు




వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి11(ప్రజాదర్బార్) కళాశాలలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్నాయి.ఫీజులు కట్టిన ఒరిజినల్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఈ రోజు రేపు అంటూ కాలం వెల్లదిస్తున్నాయి.కాలకు చెప్పులు అరిగిన తమకు ఒరిజినల్ సర్టిఫికేట్ ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా ఎనికేపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న హెలీ మేరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (హిట్స్ బి.ఎడ్,డి ఎడ్ కళాశాల)యాజమాన్యం రెచ్చిపోతున్నారు.విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.గత ఏళ్లుగా కళాశాలలో చదివిన విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్(ఎస్ ఎస్ సి,ఇంటర్,డిగ్రీ,బి,ఎడ్,డి ఎడ్ )సర్టిఫికేట్ ఇవ్వడం లేదంటూ చదివిన విద్యార్థులు కళాశాల యాజమాన్యం పై మండిపడుతున్నారు.మంగళ వారం పలువురు పూర్వ విద్యార్థులు కళాశాలకు వచ్చి నిరసన తెలియజేశారు.అనంతరం ఛన్ గోముల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు.కళాశాలకు విద్యార్థుల నుంచి బకాయిలు లేకున్నా సర్టిఫికెట్ ఇవ్వడం లేదని పలువురు విద్యార్థులు తెలిపారు.బకాయిలు ఉంటే ఎన్ని ఉన్నాయో తెలిపితే ఫీజు చెల్లించి సర్టిఫికెట్ తీసుకు వెళ్తామని చెప్పిన కళాశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని వారు తెలిపారు.కళాశాల అప్పటి యాజమాన్యం తెలిపిన ఫీజులు చెల్లించిన ఆ ఫీజులు లెక్కలోకి రావంటూ ఇప్పటి యాజమాన్యం అనడం సమంజసం కాదని వారు అన్నారు.విద్య వ్యవస్థను హిట్స్ కళాశాల వ్యాపారముగా మార్చుకుందని ఆరోపించారు.అసలు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ ఉందా? లేదా ? అనే అనుమానాలు తమకు వస్తున్నాయని మండిపడ్డారు.ఇప్పటికైనా తమ సర్టిఫికెట్స్‌లేని పక్షంలో పెద్ద ఎత్తున్న నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ దీని పై స్పందించి సర్టిఫికేట్స్ ఇప్పించేలా చూడాలని వారు కోరుతున్నారు. తనకు మ్యారేజ్ ఫిక్స్ అయ్యింది.తాను విదేశాలకు వెళ్లాలంటే పాస్ పోర్ట్ అప్లై చేసుకున్న. సర్టిఫికేట్స్ వెరైఫికేషన్ ఉంది.ఎన్ని రోజుల నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు.ఫీజు మొత్తం చెల్లించిన కూడా పట్టించుకోకుండా యాజమాన్యం చోద్యం చూస్తుంది. ఉన్నత అధికారులు హిట్స్ కళాశాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. తమతో పాటు అందరి సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న.

# పుల్కాల్ మండల్ కురుమ సంఘం సమావేశం




పుల్కల్,మార్చి11(ప్రజాదర్బార్) సమావేశంలో పాల్గొన్న రాష్ట, జిల్లా నియోజకవర్గ, మండల కురుమ సంఘం నాయకులు. పుల్కాల్ మండల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి కురుమ సంఘం మీటింగ్ ను మంగళవారం కోడూరు గ్రామంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ అధ్యక్షులు బూరుగడ్డ పుష్పనగేష్ కురుమ గారు. జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు మల్లయ్య గారు, హాజరై ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజులలో భారతదేశంలో రాబోయే జనగణన కులగణన కార్యక్రమం నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది కావున ఎప్పుడు జనగణన కులగణన చేసిన కురుమలు అందరూ తప్పకుండా మనం అందరం కులం కాలంలో కురుమ 11 క్రమ సంఖ్యగా నమోదుచేసుకోవాలి అని ఈ సందర్బంగా వారు పిలుపునిచ్చారు ఆలా కాకుండా ఇతర విధంగా నమోదుచేసుకుంటే కురుమలు, విద్య, ఉద్యోగాలు, ఆర్థికంగా, రాజకీయంగా, నష్టపోతారు అని అన్నారు, అలాగే మండంలోని కురుమలు అందరూ సమిష్టిగా ఉండి సంఘాని ముందుకు తీసుకెళ్లాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల్ కురుమ సంఘం అధ్యక్షులు ముదిమాణిక్యం సర్పంచ్ పడమటి రమేష్ , మండల ఉపాధ్యక్షుడు రాజ్, సర్పంచుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అందోల్ కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు సుభాష్, దేవుని బాలరాజ్,అందోల్ నియోజకవర్గం కురుమ యూత్ అధ్యక్షుడు ఇందూరి మోహన్, మండల్ యూత్ అధ్యక్షుడు రవీందర్, కోడూరు సర్పంచ్ మల్లేశం, మినుపూర్ ఉపసర్పంచ్, గోరిల్ల రమేష్, మాజీ సర్పంచ్ బాలయ్య, చౌటకూరు మండల అధ్యక్షులు, శ్రీశైలం నాయకులు, తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పట్టణ సమస్యలపై దృష్టి సారించాలి..! హుస్నాబాద్ పట్టణంలో కోతుల బెడదను నివారించండి.

## పట్టణ సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందించిన అఖిలపక్షం నాయకులు

హుస్నాబాద్, మార్చి 11 ప్రజాదర్బార్ హుస్నాబాద్ మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను వివిధ పార్టీలకు సంబంధించిన పార్టీ నాయకులు హుస్నాబాద్ ప్రాంతంలో నెలకొన్న కోతులు పందులు కుక్కల సమస్యలపై ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రజలను, రైతులను వాటి బారి నుండి కాపాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యకు నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా కోతులు వల్ల వరి తప్ప వేరే పంటలు వేసే పరిస్థితి లేదు. పంటల మార్పిడి జరగకపోవడం వల్ల రైతు లకు పంటలు దిగుబడి కూడా తగ్గే పరిస్థితి స్పష్టంగా కనబడుతుంది. అదేవిధంగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి కావచ్చు వివిధ ఆస్పత్రులకు కోతుల కుక్కల వల్ల చేసే గాయాలతో నెలకు 200 మంది పేషెంట్లు వస్తున్నారంటే పరిస్థితి తీవ్రత తెలుసుకోవాలని కోరడం జరిగింది. అదేవిధంగా సిసి రోడ్లకు సంబంధించి హుస్నాబాద్ మున్సిపాలిటీలో గతంలో ఉన్న రోడ్ల మీదనే మళ్లీ రోడ్డు వేయడం వల్ల రోడ్లు ఇండ్ల కంటే ఎత్తుగా ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లు కావాలనే నిబంధనలకు విరుద్ధంగా పనులు



చేస్తున్న హుస్నాబాద్ పట్టణ ఏఈ గారు పట్టించుకోకపోవడం చాలా దారుణమైన విషయం అని కూడా మంత్రికి తెలియజేయడం జరిగింది. వెంటనే ఇట్టి సమస్యలపై మంత్రి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి, వరియోగుల అనంత స్వామి, గాదాసు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - మునిసిపల్ చైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి


మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 11 :- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఐదు సంవత్సరాలు చదివి, ఎన్నో అనుభవాలను పొంది, పాఠశాలను వదిలి వెళ్లడం అనేది కొంత బాధగా ఉన్నప్పటికీ, ఉన్నత చదువులకై వెళ్లడం ఆనందంగా ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదివి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, పాఠశాల పేరు నిలబెట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. జీవితంలో స్థిరపడిన తర్వాత కొంత సమాజసేవ కూడా చేయాలని అన్నారు. తర్వాత పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. సభాధ్యక్షులు అనంతరావు మాట్లాడుతూ చదువుతోపాటు విజ్ఞానం, వినయ విధేయతలు పెంపొందించుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని చెప్పారు. ప్రతి



పరీక్షకు మధ్యలో నాలుగైదు రోజుల వ్యవధి ఉంటుంది కాబట్టి బాగా ప్రాక్టీస్ చేసి ఎక్కువ మార్కులు సాధించాలని అన్నారు. తర్వాత తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో వారు పొందిన అనుభవాలను తెలిపారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో పరీక్ష మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, సురేష్, బాబురావు, అనిత, రాజకుమారి, భువనేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవలు.

కొండాపూర్, మార్చి 11 (ప్రజా దర్బార్): మండలంలోని కొండాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6, 7, 8, 9, 10వ తరగతి చదువుతున్న 350 విద్యార్థులకు గంగాపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష అట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మల్కాపూర్ గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్, ఉప సర్పంచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందిస్తూ గంగాపతి ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా మల్కాపూర్ ఉన్నత పాఠశాలలోనే చదివి, తమ తల్లిదండ్రుల పేరు మీద ఫౌండేషన్ స్థాపించి గ్రామానికి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తరఫున గంగాపతి ఫౌండేషన్‌ను స్థాపించిన సంతోష్, సతీష్‌లను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా గంగాపతి ఫౌండేషన్




అధ్యక్షులు మాట్లాడుతూ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్, ఉద్యోగ అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# కార్మికుల పొట్టను కొట్టే కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలపై కార్మికులు పోరాటం కు సిద్ధం. కావాలి

ప్రజా దర్బార్ మహేశ్వరం మార్చ్ 11 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలని కేంద్ర కొత్త చట్టాలతో కర్షకలోకానికి నష్టం శ్రామికులకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే న్యాయం జరుగుతుందని లక్ష్మారెడ్డి అన్నారు కార్మికుల సమస్యలు పరిష్కారం.చేయాలని పారిశ్రామిక అభివృద్ధితోపాటు... కర్షకుల బాగోగులు చూసినప్పుడే రాష్ట్రం, దేశాభివృద్ధి జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ... కందుకూరుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కుమార్ కు మండల ×టీఖజ కార్మిక శాఖ విభాగం అధ్యక్షుల నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం ×టీఖజ అధ్యక్షులు నడికుడి శివ ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఖూ= మాట్లాడారు. కేంద్రం రూపొందించిన కొత్త చట్టాలతో కార్మికుల భద్రత ప్రాణ ఆరోగ్యానికి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల చట్టాలు రక్షణ పై అవగాహన పెంచుకోవాలని నూతనంగా



ఎన్నికైన ఐ ఎన్ టి యు సి నాయకుల కు లక్ష్మారెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం కందుకూరి మండలం నాయకులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్చార్జి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు

# మహిళలకు అన్ని రంగాల్లో గౌరవం దక్కుతుంది

## ప్రపంచంలోనే మన దేశం మహిళలకు ప్రత్యేక హోదా ఉంది.

## - ప్రతి రంగంలో మహిళలకు భాగస్వామ్యం కల్పించాలనీ వక్తల పిలుపు.



నిజామాబాద్ మార్చ్ 11: ప్రజా దర్బార్ ప్రతినిధి: మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు రావాలని ప్రతిభను కనబరచాలని, మహిళలు అన్ని రంగాల్లో గౌరవింపబడాలి అని వక్తల పిలుపునిచ్చారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి, న్యాయవాది, పి పి నీరజ రెడ్డి, ప్రముఖ వైద్యురాలు బండారి సుజాత, అర్బన్ సిడిపిఓ సౌందర్య, స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్స్ జ్యోతి, రాజేశ్వరి, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత హాజరయ్యారు. మొదట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రెస్ క్లబ్లో ఆనవాయితీగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుతున్నామన్నారు. ప్రతి ఒక్కరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి మాట్లాడుతూ.. మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మహిళల పాత్ర లేనిదే సమాజ మనుగడ ముందుకు సాగదని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, జర్నలిజంలో కూడా తమ వంతు పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారని తెలిపారు. సమాజంలో మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పని చేస్తూ దూసుకుపోతున్నారన్నారు. న్యాయవాది, పీపీ నీరజ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిజంలో కూడా మహిళలు విశేషంగా రాణిస్తు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధులుగా నవ సమాజ స్థాపనకు పాటుపడుతు న్నారన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. పలుచట్టాలపై అవగాహన కల్పించారు. ప్రముఖ వైద్యురాలు బండారి సుజాత మాట్లాడుతూ.. వృత్తితో పాటు ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సక్రమంగా ఉంటుందన్నారు. నిత్యం వార్తలలో బిజీగా ఉంటూ కడప గడప ఇలాంటి కార్యక్రమాలు జరపడం బాగుందన్నారు. సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ..ప్ర పపంచంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మహిళలు ఉన్నత చదువులు చదువుకొని శక్తివంతులై అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నారు. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్పెషల్ స్కూల్స్ ప్రిన్సిపల్ జ్యోతి, రాజేశ్వరి మాట్లాడుతూ..మహిళలు ప్రస్తుత సమాజంలో ఎటువంటి అనుచివేత గురికాకుండా, మహిళా శక్తివంతులుగా, స్వయం శక్తి ఎదగడానికి ప్రభుత్వం కృషి చేయాలని, సంఘంలో ఎటువంటి అణచివేతకు గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం కఠినమైనా చట్టాలను తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు . అదేవిధంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు మానభంగాలను తిప్పి కొట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.ప్రతి మహిళ చైతన్యమై అన్యాయాలపైన తిరుగుబాటు చేయాలని అప్పుడే మహిళ ఆత్మ గౌరవానికి విలువలు ఉంటాయని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు మహిళ జర్నలిస్టుల చే శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అదేవిధంగా మహిళా జర్నలిస్టులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజ్కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. రాజు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు,సీనియర్ జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లు తదితరు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) మార్చి 11 (ప్రజాదర్బార్): మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలని వ్యవసాయ కార్మిక గ్రామీణ పేదల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల తో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న చోట కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వి బి జి రామ్ జి నూతన చట్టం పొందుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నారని... వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాధించుకున్న చట్టాన్ని నిర్వీర్యం చేస్తే వ్యవసాయ కార్మిక గ్రామీణ పేదల సంఘం సహించదని హెచ్చరించారు. మార్చి 16న ఉపాధి హామీ కూలీలతో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎంపీడీవో కార్యాలయ ముట్టడికి ఉపాధి హామీ కూలీలు తొర్రూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని మన హక్కులను పరిరక్షించుకొనేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధరావత్ యాకన్న, చింతలపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య, ఉపాధి హామీ కూలీలు ఎడ్ల శోభ, అశోక్ రెడ్డి, కమటం రాధిక, కుంట జయసుధ, బొమ్మగాని అనూష, బొమ్మగాని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో పౌర సమస్యలు పరిష్కరించాలి: జోనల్ కమిషనర్‌కు మాజీ సర్పంచ్ పాండాల అనురాధ యాదగిరి గౌడ్ లేఖ.



కీసర మార్చ్ 11, ప్రజా దర్బార్:మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని దమ్మాయిగూడ 4వ డివిజన్‌లో నెలకొన్న పలు పౌర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బుధవారం మాజీ సర్పంచ్ పండాల అనురాధ గౌడ్ మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్‌కు అధికారిక లేఖ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,నాగారం నుంచి దమ్మాయిగూడను కలిపే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిన్నందున వాహనదారులు మరియు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె లేఖలో పేర్కొన్నారు.అలాగే దమ్మాయిగూడ ప్రాంతమంతటా పారిశుధ్య పనులు పెండింగ్‌లో ఉండటంతో చెత్త పేరుకుపోయి ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని తెలిపారు.కాలనీల్లో వీధి కుక్కల సమస్య పెరుగుతుండటంతో ప్రజా భద్రతకు ముప్పుగా మారిందని, చిన్నపిల్లలు మరియు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దోమల పెరుగుదల కారణంగా ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున వెంటనే ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.మారుతీ నగర్ నుండి బాలకృష్ణ రెడ్డి ఇంటి వరకు తీవ్రమైన డ్రైనేజీ సమస్య నెలకొని ఉందని, ఇది స్థానికులకు పెద్ద సమస్యగా మారిందని లేఖలో వివరించారు. అదేవిధంగా దమ్మాయిగూడ మునిసిపాలిటీలో నీటి సరఫరా సమస్యలు ఉన్నాయని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎవీబొూదీ ద్వారా ప్రతిరోజూ నీటి విడుదల చేయాలనీ ఈ సమస్యలన్నింటినీ అధికారులు పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలనీ కోరారు.

# మున్సిపాలిటీలో రెస్టారెంట్లపై ఆకస్మిక దాడులు

## నిల్వ ఆహారం విక్రయిస్తే కఠిన చర్యలు : కమిషనర్ నాగరాజు







అశ్వారావుపేట మార్చి 11 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజవర్గంలోని అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఆహార భద్రతపై మున్సిపల్ అధికారులు కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. పట్టణంలోని ఖమ్మం రోడ్‌లో ఉన్న పలు రెస్టారెంట్లపై మున్సిపల్ కమిషనర్ బి. నాగరాజు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిర్వాహకులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, వినియోగదారుల ఆరోగ్యంతో ఆటలాడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తనిఖీల సమయంలో రెస్టారెంట్లలోని వంటగదులు, ఆహార పదార్థాల నిల్వ గదులు, వంట తయారీ ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. కొన్నిచోట్ల పరిశుభ్రత లోపాలు కనిపించడంతో నిర్వాహకులను తీవ్రంగా హెచ్చరించారు. ఆహార పదార్థాలను శుభ్రతా ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేయాలని, నిల్వ ఉంచిన పదార్థాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ప్రత్యేకంగా నిల్వ ఉన్న నిల్వ ఆహార పదార్థాలను తిరిగి వేడి చేసి లేదా మళ్లీ వినియోగించి కస్టమర్లకు విక్రయించరాదని కమిషనర్ నాగరాజు స్పష్టం చేశారు. అలాంటి చర్యలు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం కలిగిస్తాయని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు గుర్తిస్తే రెస్టారెంట్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే లైసెన్సులు రద్దు చేసే వరకు వెనుకాడబోమని హెచ్చరించారు. పట్టణంలో ఆహార వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ సూచించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందని పేర్కొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా లేదా తనిఖీల్లో లోపాలు బయటపడినా వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖీల్లో టీపీఎస్ వి. శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీడీ కార్మికురాలు మృతి సంతాపం తెలిపిన పలువురు నాయకులు




హుజురాబాద్/ జమ్మికుంట ప్రతినిధి, మార్చి 11 (ప్రజా దర్బార్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఐజమీా కాంప్లెక్స్ ప్రాంతంలో నివసిస్తూ బీడీ కార్మికురాలు కష్టపడి జీవనం సాగిస్తున్న కుటుంబంలో అకస్మాత్తుగా చోటుచేసుకున్న విషాదం స్థానికులను కుటుంబ సభ్యులను కలచివేసింది. దీకొండ నిర్మల 55 . భర్త దీకొండ సత్యనారాయణ. భార్య ఆకస్మికంగా స్ట్రోక్ రావడంతో మరణించడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కష్టపడి పనిచేస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే భార్యాభర్తలు స్థానికులకు. బంధువులకు అందరితో కలిసిమెలిసి ఉండేది మంచి కుటుంబం పేరు తెచ్చుకున్నారు. శుభకార్యంలో ఎంతో ఆనందంగా పాల్గొన్నారు.మరిది కొడుకు వివాహం ఎంతో ఘనంగా జరిగింది. ఆ పెళ్లి వేడుకలో బంధుమిత్రులతో కలిసి ఉత్సాహంగా పాల్గొని అందరితో ఆత్మీయంగా మాట్లాడారు. అందరితో కలిసిమెలిసి నవ్వుతూ మాట్లాడి చూసి బంధువులు, స్నేహితులు ఎంతో సంతోషించారు.కానీ అదే రాత్రి అనూహ్యంగా స్ట్రోక్ రావడంతో పరిస్థితి విషమించింది. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం ప్రయత్నించినప్పటికీ ఆయన ప్రాణాలు నిలువలేకపోయాయి. క్రితం వరకు ఆనందంగా తిరిగిన వ్యక్తి అకస్మాత్తుగా స్ట్రోక్ తో మరణించడం కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.మరణ వార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. బంధువులు, స్నేహితులు,పరిచయస్తులు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎవరి నోట వినినా ఎంతో మంచిది అందరితో కలుపుగోలుగా ఉండేది, ఎప్పుడూ ఎవరికీ కీడు కోరని మనసున్న వ్యక్తి అని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నాలుగు రోజుల క్రితం వరకు తమతో కలిసి ఆనందంగా మాట్లాడిన వ్యక్తి ఈరోజు లేదు అని తెలుసుకుని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. "నిన్నగానీ మొన్నగానీ మాతోనే నవ్వుతూ మాట్లాడిన ఆమె ఇలా అకస్మాత్తుగా మమ్మల్ని వదిలి వెళ్లిపోవడం మేము తట్టుకోలేకపోతున్నాం" అని కుటుంబ సభ్యులు, బంధువులు దుఃఖభరితంగా తెలిపారు. స్థానికులను కూడా తీవ్రంగా కలచివేసింది. మృతి పట్ల స్థానికులు, బీడీ కార్మికురాలు, పరిచయస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని కోరుతున్నారు. ఈ ఘటనతో డిసిఎంఎస్ కాంప్లెక్స్ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. చివరిసారిగా చూసేందుకు బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.


# మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలి

## మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 (ప్రజాదర్బార్): మున్సిపాలిటీలో అంతర్గత ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ మున్సిపల్ అధికారులకు సూచించారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, అందులో భాగంగా గత రెండు మూడు రోజుల నుండి జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఫైళ్ల క్లియరెన్స్, సానిటేషన్, కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తమ పర్యటనలో భాగంగా మున్సిపల్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి మాట్లాడుతూ ఫైళ్లను వెంటనే క్లియరెన్స్ చేయాలని, అనవసరమైన స్క్రాప్ ను వెంటనే ఖండం చేయాలని, సూచించారు. సుమారు గంటన్నరకు పైగా కార్యాలయంలో ఆమె తనిఖీలు నిర్వహించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, వారి సమస్యలను సావధానంగా పరిశీలించి వారికి తగిన విధంగా పరిష్కారం చూపాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో అంతర్గత ఫైళ్ల క్లియరెన్స్, అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని, నగర పరిధిలో ఉన్నటువంటి కాలనీలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని, సానిటేషన్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలు, ప్రాంతాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# స్మశాన వాటిక ప్రాంగణాలలో కనీస సౌకర్యాలు కల్పించండి, బిజెపి నాయకులు నల్ల జై శంకర్ గౌడ్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చ్,11, కుత్బుల్లాపూర్ డివిజన్ 286 పరిధిలోని స్మశాన వాటికల ప్రాంగణంలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం. అందజేసిన నల్ల జై శంకర్ గౌడ్,ఈ సందర్భంగా ఆయనతో పాటు పులి బాలరాం మరియు కేశవ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని స్మశాన వాటిక ప్రాంగణాలు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై ఉన్నాయని తెలిపారు. అక్కడ సరైన పరిశుభ్రత లేకపోవడం, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా సమాధుల వద్ద ఉన్న వాష్‌రూమ్‌లు దెబ్బతిన్న పరిస్థితిలో ఉండి ప్రజలు ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నాయని, తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం బాధాకరమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్ ప్రస్తుతం పనిచేయకపోవడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ప్రియమైన వారి అంత్యక్రియలు నిర్వహించడానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, సమాధుల ప్రాంగణాలు గౌరవప్రదమైన ప్రదేశాలు కావడంతో అక్కడ కనీస పౌర సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సమాధుల వద్ద బోర్‌వెల్‌ను మరమ్మత్తు చేసి తాగునీటి సౌకర్యం కల్పించడం, వాష్‌రూమ్‌లను పునరుద్ధరించడం, సమాధుల ప్రాంగణంలో క్రమం తప్పకుండా పరిశుభ్రత నిర్వహించడం, మొక్కలు నాటడం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల కార్యక్రమం కింద ఈ పనులను వెంటనే ప్రారంభించి టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కౌన్సిల్ మెంబర్ పులి బాలరాం, ప్రముఖ న్యాయవాది కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆలోచనలు వారి భవిష్యత్ ను గొప్పగా నిర్మించుకొనేలా ఉండాలి

## - కామారెడ్డి ఏ ఎస్పీ - చైతన్య రెడ్డి



**దోమకొండ మార్చి 11 , ( ప్రజా దర్బార్ )** విశ్వ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు తమ భవిష్యత్ ను గొప్పగా నిర్మించుకొనేలా ఆలోచించాలని కామారెడ్డి ఏ ఎఎస్పీ చైతన్యరెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలంలోని బిటిఎస్ సమీపంలో గల సౌత్ క్యాంపస్ లో బుధవారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎఎస్పీ హాజరై విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ: విశ్వవిద్యాలయం విద్యార్థులకు తమను తాము ఉత్తమ వ్యక్తులుగా మలుచుకునే అవకాశం ఇస్తుందని అన్నారు. మంచి స్నేహాలను, నైపుణ్యాలను తీపి గుర్తులను ఇక్కడ పెంచుకోవాలని ఆమె సూచించారు. అంతేకానీ అనవసర విషయాలలో తలదూర్చి మీ బంగారు భవిష్యత్ ను పాడు చేసుకోవద్దని విద్యార్థు లకు పిలుపు నిచ్చారు. తాము చదువుకున్న విద్యాలయం తమకు గొప్ప జ్ఞాపకా లను ఇవ్వాలని అన్నారు. చిన్న చిన్న విషయాలకు ఆవేశాలకు పోతే జీవితం చిన్నాభిన్నం అవుతుందని హితవు పలికారు. కాలేజ్ స్నేహం జీవితాంతం ఉంటుందని అలాంటి స్నేహాలను పెంచుకోవాలని అన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ లకు ఒక గైడ్ లా ఉండాలి అన్నారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ ల నుండి సలహాలు తీసుకొని కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. ముందుగా ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ క్యాంపస్ విశేషాలను వివరిస్తూ మాట్లాడారు. తమ విద్యార్థులు ఇప్పటి వరకు సాధించిన విజయాలు, క్యాంపస్ లో జరిగిన అభివృద్ధికరమైన విషయాలను వివరించారు. ర్యాగింగ్ జరగకుండా తాము తీసుకుంటున్న చర్యలను తెలిపారు. బిక్నూర్ సీ ఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ: ప్రతీ ఒక్కరికీ విద్యార్థి జీవితం చాలా అందమైనదని అన్నారు. ఎన్నో ఆశలతో, ఆశయాలతో తమ తల్లి దండ్రులు తమ జీవితాలను త్యాగం చేస్తూ విద్యార్థులను చదివిస్తున్నారని అన్నారు. అలాంటి జీవితాన్ని పనికిరాని విషయాలకు పోయి ఇబ్బందుల్లో పడేసుకోవద్దని హెచ్చరించారు. తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టేలా మన నడవడిక ఉండాలని తెలిపారు.



ప్రతి విద్యార్థి అహర్నిశలు కష్టపడి ప్రణాళిక ప్రకారం చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. బిక్నూర్ ఎస్సై ఆంజనేయులు మాటాడుతూ: ర్యాగింగ్ వల్ల జరిగే పరిణామాలు, శిక్షలు, చట్టాలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థి జీవితంలో పోలీస్ కేసుల వైపు పోతే ఉద్యోగావకాశాల్లో వచ్చే నష్టాలను వివరించారు. కార్యక్రమానికి ఫిజిక్స్ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.హరిత లక్కరాజు అధ్యక్షత వహించారు. గర్ల్స్ హాస్టల్ వార్డెన్ డా.సునీత ముగింపు పలుకుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాయ్స్ హాస్టల్ వార్డెన్ డా.యాలాద్రి, ఏపీఆర్ ఓ డా. సరిత పిట్ల అధ్యాపకులు, డా.సబిత, డా.నారాయణ, డా.నర్సయ్య, డా.రమాదేవి, శ్రీకాంత్ , డా.శ్రీమాత, డా. వెంకట్ రెడ్డి డా.విజయ్ కుమార్ , సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీ ఓ. తిరుప తిరెడ్డి



**రామారెడ్డి, మార్చి 11, ( ప్రజా దర్బార్ )** :ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే పేదలకు సొంత ఇల్లు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. ఈ ఇళ్ల నిర్మాణాన్ని అధికారులు ఎప్పటికీ పర్యవేక్షిస్తూ, త్వరగా పూర్తి చేయాలని సూచనలు అందిస్తు న్నారు. ఈ నేపథ్యంలో అన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఎంపీ ఓ తిరుపతిరెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, ప్రభుత్వం పేదల సొంత ఇల్లు కల్పించేంకు కట్టుబడి ఉంది. ఈ ఇళ్ల నిర్మాణాలు నాణ్యమైనవిగా,త్వరగా పూర్తి కావాలని అన్నారు. నిర్మాణాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రయోజనాలు పేదలకు చేరాలని అభ్యర్థించారు.గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని స్వాగతించు కున్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా తమ సొంత ఇల్లు కలిగే అవకాశం ఏర్పడటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సాగర్ గౌడ్, సర్పంచ్ లతా శ్రీనివాస్, ఉపసర్పంచ్ దయానంద్ పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పంట పొలాన్ని చదును చేసిన రెవెన్యూ అధికారులు

## - కొహెడ రైతు ఆగమయ్యకు చెందిన నాలుగు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం

## - జేఏసీ నాయకులతో కలిసి ఆందోళనకు దిగిన రైతు

**తుర్కయాంజాల్, మార్చి 11 (ప్రజా దర్బార్)**రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధిలోని కొహెడ గ్రామానికి చెందిన రైతు ఆగమయ్యకు సర్వే నెంబర్ 167/1లో ఉన్న నాలుగు ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయడంతో వివాదం నెలకొంది. ఈ భూమిని తమ కుటుంబం తాతల కాలం నుంచి సుమారు 100 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని రైతు ఆగమయ్య తెలిపారు.అభివృద్ధి పనుల పేరిట దళితులు, బీసీలకు చెందిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోందని, తగిన నష్టపరిహారం చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములపై హక్కు లేదని అధికారులు చెప్పడం రైతులను అయోమయంలోకి నెడుతున్నదని స్థానికులు పేర్కొన్నారు .ఆగమయ్య పొలాన్ని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నంలో భాగంగా అందులో ఉన్న జొన్న, సొప్ప పంటలను రాత్రి సమయంలో తొలగించి భూమిని చదును చేసినట్లు రైతు ఆరోపించారు. ఆందోళనకు దిగిన కోహెడ జేఏసీ నాయకులు ఈ ఘటనకు నిరసనగా బుధవారం రైతు ఆగమయ్య కొహెడ జేఏసీ నాయకులతో కలిసి సర్వే నెంబర్ 167/1 వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు కందాల బలదేవరెడ్డి మాట్లాడుతూ, ఈ నిరసన ఇంతటితో ఆగదని, రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నీడ లేకుండా ఎర్రటి ఎండల్లో కూర్చుని నినాదాలు చేస్తూ నిరసనలు తెలియజేశారు.రైతుకు నష్టపరిహారంగా ఎకరాకు 500 గజాల చొప్పున భూమిని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ధర్నా స్థలానికి వచ్చిన పోలీస్, రెవెన్యూ అధికారులు ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయారని జేఏసీ నాయకులు ఆరోపించారు.అభివృద్ధి పనుల పేరిట ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని



వారు మండిపడ్డారు. రైతులకు సరైన నష్టపరిహారం ప్రకటించకుండా కొహెడ సర్వే నెంబర్ 167/1లో ప్రభుత్వ పనులు ప్రారంభిస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సుమారు 100 సంవత్సరాలుగా దళితులు, బీసీలు సాగు చేస్తున్న భూములను పరిహారం లేకుండా తీసుకుంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి తప్పుడు నివేదికలు ఇస్తూ రైతుల భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని, రైతులను బెదిరించడం సరికాదని జేఏసీ నాయకులు ఆరోపించారు.రైతు ఆగమయ్య ఆవేదనఈ సందర్భంగా ఆగమయ్య రైతు మాట్లాడుతూ, తమ కుటుంబం 100 సంవత్సరాలుగా ఈ భూమినే సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇప్పుడు అధికారులు ఈ భూమిపై ఎలాంటి హక్కు లేదని చెప్పడం సరైన సమాధానం కాదన్నారు. తమకు నష్టపరిహారంగా ఎకరాకు 500 గజాల చొప్పున భూమిని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# పెంచికల్‌పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా సముద్రాల రాజన్న ఏకగ్రీవం



**పెంచికల్‌పేట్,ప్రజాదర్బార్** :పెంచికల్ పేట్ మండలంలో బుధవారం రోజు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పెంచికల్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సముద్రాల రాజన్నను ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పార్టీ పట్ల రాజన్న చేస్తున్న సేవలను అగ్రనాయకత్వం గుర్తించి, ఆయనకు మండల బాధ్యతలు అప్పగించిందనీ, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాజన్నను సన్మానించి, నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తానని, కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీ విజయానికి కృషి చేస్తానని రాజన్న తెలిపారు . ఈ కార్యక్రమంలో పెంచికల్‌పేట్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 11** :మోటకొండూర్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నూతన తహసీల్దార్ కార్యాలయ భవన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన మండల కేంద్రాన్ని సందర్శించి కార్యాలయ భవన నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించిన కలెక్టర్,నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భవన నిర్మాణం పూర్తి కావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కార్యాలయ భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని,పనులను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.తహసీల్దార్




కార్యాలయం నిర్మాణం పూర్తయితే మండలంలోని ప్రజలకు రెవెన్యూ సంబంధిత సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజేంద్ర ప్రసాద్,ఎంపిడిఓ ఇందిరతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై సమీక్ష

## - అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు నిలపాలి

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ మార్చ్ 11: ప్రజా దర్బార్ ప్రతినిధి:** అర్బన్ నియోజకవర్గం అభివృద్ధిపై, అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ల పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరతగతిన పూర్తి చేసేలా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గారు బుధవారం ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే నిర్మించి అర్హులైన నిరుపేదలకు అందించే విధంగా ప్రణాళికలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి రావలసిన యూజీడి పనుల నిధుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కలెక్టర్ గారికి సూచించారు. బోధన్ బస్టాండ్



సమీపంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మరమ్మతులను పూర్తిచేసి అర్హులైన వారికి కేటాయించాలన్నారు. గత 12 రోజుల క్రితం 12 శాఖల ముఖ్య అధికారులతో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో తాను రివ్యూ చేపట్టడం జరిగిందని ఆ రివ్యూ కు సంబంధించిన పురోగతిని తెలుసుకునేందుకు తిరిగి ఈ రోజు జిల్లా కలెక్టర్ తో పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఏది ఏమైనా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్దె తన లక్ష్యమని స్పష్టం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 11** :యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు.మెడికల్ ఆఫీసర్ తో పాటు,విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు .ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు.ఆసుపత్రి లోని అన్ని రూమ్ లని పరిశీలించారు.ఆసుపత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అన్ని రకాల మందులు,వాక్సిన్




అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు.ఆసుపత్రి కి చెకప్ కోసం వచ్చిన గర్భిణి స్త్రీలతో కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యులర్ గా వచ్చి చెకప్ చేయించుకోవాలని,ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని,పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# విద్యార్థుల చైతన్యానికే స్వయం పరిపాలన

**చిట్యాల మార్చి 11 (ప్రజాదర్బార్)**చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు.ప్రిన్సిపల్‌గా బోగ ఆనంది, మెట్టు వర్షిత, విద్యాశాఖ మంత్రిగా కొత్త ప్రణీత్ కుమార్, జిల్లా కలెక్టర్‌గా భూతం రిషా కుమారి, డిప్యూటీ కలెక్టర్‌గా ఈరటి వర్షిత, జెడ్పీ చైర్‌పర్సన్‌గా గుజ్జ జ్యోతి, డీఈవోగా మెట్టు శివతేజ, డిప్యూటీ డీఈఓగా ఆకుల సుప్రీత్, ఎంఈఓగా కోడి ఇందు, ఎంపీడీవోగా లోడే దివ్యశ్రీ, ఎంపీవోగా లోడే కార్తీక్ బాధ్యతలు నిర్వహిస్తూ పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యవకర్త బొడిగె రవీందర్,ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో మనోవికాసం, నాయకత్వ లక్షణాల పెంపొందనకు దోహదపడతాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంత బాధ్యతతో కూడుకున్నదో ఒకరోజు అనుభవంలో నేర్చుకున్నామని విద్యార్థులు తమ అనుభవాలను



పంచుకున్నారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమళ్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, కోనేటి యాదగిరి, సురోజు హర్షిని, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 11** :యాదగిరిగుట్ట మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్టలోని పోలింగ్ కేంద్రం నెం.145, ఇందిరా కాలనీ వద్ద ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ మ్యాపింగ్ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఓటర్ల వివరాలు ఖచ్చితంగా నమోదు కావడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక ఎస్ఐఆర్ ప్రక్రియను సక్రమంగా రూపొందించాలని,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని



కూడా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గణేష్ నాయక్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరాము మందిర అభివృద్ధికి కృషి

## - లక్ష విరాళాన్ని ప్రకటించిన మనోహర్ రెడ్డి -- పున ప్రతిష్ఠ ఉత్సవాలకు ఆహ్వానించిన కమిటీ సభ్యులు

**తాండూర్ మార్చి 11 (ప్రజా దర్బార్)** పట్టణంలోని ఇంద్రానగర్లో గల శ్రీరామ మందిర దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం దేవాలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని శాలువాతో సన్మానించి పునర్ ప్రతిష్ఠ కార్యక్రమాలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దేవాలయ పునర్ నిర్మాణంకు తన వంతుగా విరాళంగా లక్ష రూపాయలను ప్రకటించారు. అదేవిధంగా ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు పున ప్రతిష్టపన కార్యక్రమాలు జరుగుతున్నాయని27వ



తేదీన శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవాలు జరుపుతున్నట్లు కమిటి సభ్యులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఆహ్వానించారు.

# పాలమూరు బిడ్డలు కోహినూర్ వజ్రాలు : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్. మార్చి11(ప్రజాదర్బార్):-** మహబూబ్‌నగర్‌లో పుట్టిన ప్రతి బిడ్డ అసాధారణమైన వారేనని, పాలమూరు బిడ్డలు లేబర్ కాదని, కోహినూర్ వజ్రాలు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని వైటిసి బిల్డింగ్ లో గత 45 రోజుల పాటు ఐఐఐటీ లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు అంటే కేవలం శ్రామిక జిల్లా కాదని, ఎన్నో అన్యాయాలు, దగా, మోసాలకు గురైన జిల్లా అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి పాలమూరు చరిత్ర ఒక ప్రధాన ఆధారమని, తెలంగాణ ఉద్యమంలో పాలమూరుకు జరిగిన అన్యాయం గురించి చెప్పి రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఆయన చెప్పారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు జిల్లాకు పూర్తి న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే యువత తెలంగాణ చరిత్రను కొత్తగా రాసి , భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నిర్ధారించే శక్తి యువతలోనే ఉందన్నారు. అందుకే విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. ఎంత ఎత్తుకు ఎదగాలనుకుంటే అంత ఎత్తుకు ఎదగడానికి తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు చాలా ఉన్నాయని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు ఎల్లవేళలా తాను అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఎన్నో దశాబ్దాలుగా మన ప్రాంతం ఎన్నో కష్టాలు, కరువు కాటకాలు ఎదుర్కొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మనకు వనరులు లేవని కేవలం మన పూర్వీకులు ఇచ్చిన జ్ఞానమే మనకు ఉన్న ఏకైక ఆస్తి అని ఆయన అన్నారు. మన డిఎన్ఎలో ఉన్న మేధస్సు, తెలివి, కష్టపడే మనస్తత్వం, ప్రేమతో పలకరించే గుణాన్ని మనం ఆయుధాలుగా చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ శిబిరంలో పాల్గొన్న 150 మంది విద్యార్థులు తమ విజయాలతో తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. బాగా కష్టపడి చదవాలని, అది తమకోసం మాత్రమే కాకుండా కుటుంబ భవిష్యత్తు కోసం కూడా అవసరమని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి విద్య మరియు సాగునీటి రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఈ విద్యా యజ్ఞంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చే పది సంవత్సరాలు కష్టపడాలని పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్రపతి ఎ.పి.జే అబ్దుల్ కలామ్ చెప్పిన " లా ఎమ్ ఇస్ క్రైమ్" అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన కోసం కష్టపడాలని విద్యార్థులకు సూచించారు. మహబూబ్‌నగర్ అభివృద్ధికి అవసరమైనన్ని నిధులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు సిద్ధంగా ఉన్నారని, ఇది జిల్లాకు లభించిన గొప్ప అవకాశమని, ఇదే మన పాలమూరుకు లభించిన స్వర్ణయుగమని ఆయన అన్నారు. పాలమూరు లేబర్ జిల్లా కాదని, సరస్వతి పుత్రుల అడ్డాగా నిలిపే బాధ్యత మనందరిదని పిలుపునిచ్చారు. అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో విద్య వైద్యం రెండూ లభిస్తే జీవితం సాఫీగా ముందుకు సాగుతుందన్నారు. మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, అందుకే కసిగా చదువుకోవాలని, లక్ష్యంలో ఆడ, మగ అనే తేడా ఉండదని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివినప్పుడు నాడు ఇలాంటి ఎమ్మెల్యే లేరని, అయినా కాన్ఫిడెన్స్ తో చదివి, ఎస్పీగా ఎంపికైనట్లు ఆమె చెప్పారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ పొందిన విద్యార్థులు పదవతరగతి లో ఉత్తమ మార్కులు సాధించి, ఐఐఐటీలో సీటు సాధించి, ఎమ్మెల్యే గారికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని ఆమె ఆకాంక్షించారు. నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయడంలో సఫలీకృతం అయిన ఎమ్మెల్యే పేదింటి బిడ్డల కలలను సాకారం చేయడానికి చాలా కృషి చేస్తున్నారని ఆమె చెప్పారు. డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఫాలోవర్స్ ను తయారు చేయడం లేదని, లీడర్లను తయారు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే తో కలిసి ప్రయాణం చేయడం జీవితంలో గొప్పని అనుభూతి కలుగుతుంది అని ఆయన చెప్పారు. వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ఇలాంటి నాయకుడు దీపం పట్టి ఏ మూలన వెతికినా కనిపించడని, కోహినూర్ వజ్రం తనకు మాత్రం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ గుముడాల రాధ గోవర్ధన్ గౌడ్, డిఇఓ ప్రవీణ్ కుమార్, ఐఐఐటీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి , సోంబూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ : పెంచికల్ పేట్ మండలంలోని ఎల్బూర్ అంగన్వాడీ



కేంద్రాన్ని బుధవారం రోజు సర్పంచ్ చప్పిడి రవీందర్ తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణీలకు పంపిణి చేస్తున్న గుడ్లు, పాలు మరియు బాలామృతాన్ని పరిశీలించారు. అలాగే మంచి పౌష్టిక ఆహారాన్ని ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుకిడే రాజేశ్వర్,వార్డ్ సభ్యులు,అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు నాయకులు శోభన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కారం గుట్టురట్టు: రూ. 4 లక్షల సరుకు సీజ్

వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)మార్చి 11: ఏనుమాముల ఠాణా పరిధిలోని సాయి సిద్ధార్థ ఇండస్ట్రీలో మిర్చి తొడిమల వ్యర్థాలతో కల్తీ కారం తయారు చేస్తున్నట్లు అందిన సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ సోదాల్లో రూ. 4 లక్షల విలువ చేసే 1000 బస్తాల మిర్చి తొడిమలు, 500 బస్తాల తొడిమల పొడిని ఏసీపీ మధుసూదన్ బృందం స్వాధీనం చేసుకుంది. అక్రమ దందాకు పాల్పడుతున్న శివనగర్ కు చెందిన బీర్తి సురేష్ ను అదుపులోకి తీసుకుని, తదుపరి చర్యల కోసం నిందితుడిని, సరుకును ఏనుమాముల పోలీసులకు అప్పగించారు. ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, ఎస్సై ఉప్పలయ్య ఈ దాడిలో పాల్గొన్నారు.

# పొగాకురహిత సమాజ నిర్మాణంలో మీడియాది కీలకపాత్ర

- ధూమపాన దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి
- 'నో స్మోకింగ్ డే'పై వర్క్‌షాప్‌లో వక్తలు
- పీఐబీ ఆధ్వర్యంలో మీడియాకు వర్క్‌షాప్




**హైదరాబాద్ ప్రజాదర్బార్ ,మార్చి 11:** ధూమపానం వల్ల కలిగే నష్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి మీడియా కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. 'నో స్మోకింగ్ డే'(ప్రతి ఏడాది మార్చి రెండో బుధవారం) సందర్భంగా బుధవారం కవాడిగూడలో పత్రికా సమాచార కార్యాలయం(పీఐబీ).. వార్త(మీడియా వర్క్‌షాప్) కార్యక్రమం నిర్వహించింది. ధూమపానం వల్ల నష్టాలు, నో స్మోకింగ్ డే ప్రాముఖ్యత, ధూమపాన నివారణలో మీడియా పాత్ర వంటి అంశాలపై పీఐబీ–హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్‌టీఈపీ) ఐఈసీ అధికారి ఎస్,జితేంద్ర హాజరై ప్రసంగించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ మాట్లాడుతూ... ధూమపానం, పొగాకు వినియోగం వల్ల క్షయ సహా అనేక వ్యాధుల ముప్పు పెరుగుతుందని, శరీరంలోని కీలక అవయవాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. క్షయ వ్యాధికి పొగాకు వినియోగం ఆజ్యం పోస్తోందని, క్షయ బాధితుల్లో 8 శాతం మంది పొగాకు అలవాటు ఉన్నట్టు గణాంకాలు చెప్తున్నాయని గుర్తుచేశారు. ధూమపానం, మద్యపానం, అతిగా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ వాడటం వల్ల రోగనిరోధక శక్తి తగ్గిపోయి, త్వరగా వ్యాధుల బారిన పడతారని తెలిపారు. పొగాకు వ్యసనాన్ని మానుకోవాలనుకునే వారు నేషనల్ టొబాకో క్విట్‌లైన్ సర్వీసు టోల్ ఫ్రీ నెంబరు 1800 112 356 కు ఫోన్ చేసి, సలహాలు పొందొచ్చని సూచించారు.జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం(ఎన్‌టీఈపీ) ఐఈసీ అధికారి ఎస్.జితేంద్ర మాట్లాడుతూ... ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగం సమాజానికే నష్టమని అన్నారు. ధూమపానం చేసే వారి ఆరోగ్యానికి ఎంత నష్టమో, ఆ పొగను పీల్చే ఇతరుల ఆరోగ్యానికి కూడా అంతే నష్టమని పేర్కొన్నారు. పొగాకు వాడేవారిలో క్షయవ్యాధి ముప్పు కూడా ఎక్కువ అని అన్నారు. క్షయవ్యాధి పట్ల సమాజంలో ఉన్న దురభిప్రాయం, వ్యాపిస్తున్న తప్పుడు సమాచారాన్ని తగ్గించేందుకు మీడియా కృషి చేయాలని కోరారు.పీఐబీ హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ... పొగాకు ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని, వినియోగంలో రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. పొగాకు వ్యసనాన్ని తగ్గించేందుకు కేంద్రప్రభుత్వం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం(ఎన్‌టీసీపీ) చేపట్టిందని, సీఓటీపీ చట్టం చేసిందని గుర్తుచేశారు. ధూమపానం



వంటి వ్యసనాలను నివారించడానికి ప్రజాభాగస్వామ్యం కీలకమని, ఇందుకోసం అవగాహన కల్పించడానికి మీడియా కృషి చేయాలని కోరారు.పీఐబీ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ... చైనా తర్వాత ధూమపానం చేసే వారు భారత్‌లోనే ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో 28% మంది ధూమపానం చేస్తుండగా, పరోక్ష ధూమపాన ప్రభావం 42% మందిపై ఉంటోందని గణాంకాలు చెప్తున్నాయని అన్నారు. ధూమపానం, పొగాకు వినియోగం భవిష్యత్తుకు ప్రమాదంగా మారుతోందని అన్నారు. వీటి నివారణకు కేంద్రం నషా ముక్త్ భారత్ చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.పొగాకు నిర్మూలన స్వచ్ఛంద కార్యకర్త, టొబాకో కంట్రోల్ హీరో అవార్డుగ్రహీత మాచన రఘునందన్ మాట్లాడుతూ... ధూమపానం నిర్మూలనలో సమాజంలోకి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సీబీసీ) అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రపంచ సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలి

- విజయవంతంగా నిర్వహించబడిన మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం




**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)** విద్యార్థులు ప్రపంచ సమస్యలపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ కృత పేర్కొన్నారు. బుధవారం మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థులలో అంతర్జాతీయ అవగాహన, నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి చేయడం లక్ష్యంగా విద్య శాఖ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రోగ్రాం( ఎం యు ఎన్) ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 24 పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ప్రపంచ దేశాల ప్రతినిధులుగా పాల్గొని అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపారు. వాతావరణ మార్పు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రపంచ సమస్యలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమం



ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ రాజనీతిలో ఉపయోగించే చర్చా విధానాలు అలాగే నిర్ణయ ప్రక్రియల గురించి విలువైన అనుభవాన్ని పొందుతారని తెలిపారు. జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా రాబోయే రోజులలో మంచి భవిష్యత్తు ఉంటుందని మంచి నాయకులుగా ఎదగాలని సూచించారు. అలాగే అకాడమిక్ మానిటరింగ్ అధికారి డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు ప్రపంచ సమస్యల పైన పూర్తి అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయిలో జరిగే మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి సి డి ఓ అస్రా ఖాద్రి, సాంఘిక శాస్త్ర ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ప్రసంగపాణి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్, పాండురంగ, బాలవర్ధన్ రెడ్డి ,వెంకటయ్య జుర్రు నారాయణ, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# మురికి కూపంగా మారిన బ్లూ ఫాక్స్ రెస్టారెంట్...

- రైతుల పొలాల్లోకి వ్యర్థ జలాలు
- ప్రజాపాలన పల్లె ప్రగతిలో బయటపడిన హోటల్ బాగోతం




**మురికి నీటిని రైతుల పొలాల్లోకి వదులుతున్న మజీద్ పూర్ లోని బ్లూ ఫాక్స్ రెస్టారెంట్**

**శామీర్ పేట,మార్చి11 (ప్రజా దర్బార్):** అలియాబాద్ మునిసిపాలిటీ మజీద్ పూర్ సమీపంలో నీ, బ్లూ ఫాక్స్ రెస్టారెంట్ చుట్టూ తీవ్ర కలకలం రేగుతోంది. బయటకు చూడటానికి ఆకర్షణీయంగా కనిపిస్తున్న ఈ హోటల్ వెనుక భాగంలో మాత్రం మురికి వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెస్టారెంట్ నుంచి వెలువడుతున్న మురికి వ్యర్థ జలాలను సమీపంలోని రైతుల పొలాల్లోకి వదులుతున్నారని రైతులు



**ప్రజా పాలన పల్లె ప్రగతి లో భాగంగా బ్లూ ఫాక్స్ రెస్టారెంట్ వెనకాల వదులుతున్న మురికి నీటిని పరిశీలీస్తున్న చైర్ పర్సన్ శిరీషా కృష్ణా రెడ్డి**

ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పంటలకు నష్టం కలగడంతో పాటు పరిసర ప్రాంతాల్లో అస్వచ్ఛత పెరుగుతోందని వారు చెబుతున్నారు.ప్రజా పాలన--పల్లె ప్రగతి కార్యక్రమంలో ఈ హోటల్ బాగోతం బయటపడినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు, ముఖ్యంగా కమిషనర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.తాజాగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఈ అంశంపై దృష్టి సారించి ప్రజలకు న్యాయం చేస్తారా? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అనే ప్రశ్నలు స్థానికుల్లో చర్చనీయాంశంగా మారాయి. వెంటనే విచారణ జరిపి హోటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# తిరుమలపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 11(ప్రజాదర్బార్)** తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో బుధవారం మెడిసిటి హాస్పిటల్ మేడ్చల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ డొనికెన రేణుక వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడిసిటీ హాస్పిటల్ వారి వైద్య సేవలను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు .ఈ సందర్భంగా గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు, వార్డు సభ్యులు వంగ కరుణాకర్ రెడ్డి, సంపత్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్కే హుస్సేన్



చాడ మురళి రెడ్డి, నూకల మల్లేష్ ,నాంసాన్ యాదగిరి, తూటి కిష్టయ్య ,బూసి మల్లయ్య, మెడిసిటీ హాస్పిటల్ డాక్టర్ లలిత, డాక్టర్ చాందిని డాక్టర్ శ్రావణి ,డాక్టర్ మౌనిక ఝాన్సీ ,ఫార్మసిస్ట్ కవిత, మార్కెటింగ్ సిబ్బంది రాఘవేందర్ రెడ్డి, సాయి కుమార్ పాల్గొన్నారు

# బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి కొలుపుల కమలాకర్ నామినేషన్

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 11:** యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి న్యాయవాది,మున్సిపల్ మాజీ చైర్మన్ కొలుపుల కమలాకర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.భువనగిరి బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్ రెడ్డికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ జిల్లా కోర్టుకు నూతన కోర్టు గదులు,భవనాలు ఏర్పాటు చేయడంతో పాటు న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు .సీనియర్ న్యాయవాదులు నాగారం అంజయ్య,వంగేటి విజయభాస్కర్ రెడ్డి,శెట్టిగారి శ్రీకాంత్ తదితరులు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు




వి.వి.గౌడ్,పి.లింగారెడ్డి,గోదా వెంకటేశ్వర్లు,గవర్నమెంట్ ప్లీడర్ చందుపట్ల రజనీ,బుగ్గ జయ,డి.హరిప్రియ,కుక్కదువ్వ కృష్ణ, కుక్కదువ్వ సోమయ్య,ఉపాధ్యక్షులు రేణుక,శంకర్ గౌడ్,బాల మల్లేష్ ,ఎన్. విద్యాసాగర్,ఐలయ్య, సూదగాని రవి,గాజుల భద్రయ్య, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Thursday, March,12, 2026

# విద్యార్థులే అధికారులు

## - తాజ్‌పూర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 11** :భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతిని ధులు,అధికా రులు,ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించి అతిథులను ఆకట్టుకున్నారు.కలెక్టర్,గ్రామ సర్పంచ్, ఎంఈఓ ,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితర పాత్రల్లో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఆసక్తికరంగా తీర్చిదిద్దారు .ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ ప్రశంసనీయమని పేర్కొన్నారు .భవిష్యత్తులో ఈరోజు పోషించిన పాత్రలను నిజ జీవితంలో సాధించాలంటే కష్టపడి చదవాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని గ్రామ సర్పంచ్ తెలిపారు .అనంతరం స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డా. ర్యాకల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి బి. నరేందర్,ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ,ఏఏంఎంసీ చైర్మన్ వరిగంటి రమ్య,వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ,బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మి,బీట్కూరి మహేష్,వరిగంటి మానస,షేక్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 11**:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి,మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు.మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.జిల్లాలో మహిళల అభివృద్ధి,భద్రత మరియు సాధికారత కోసం అధికారులు సమిష్టిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.మహిళలు విద్యా,ఉపాధి,స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు ,పౌర సరఫరాల అధికారి రోజారాణి,ఇతర జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మహిళలను సత్కరించి అభినందించారు.


# శ్రీరాము మందిర అభివృద్ధికి కృషి

## - లక్ష విరాళాన్ని ప్రకటించిన మనోహర్ రెడ్డి
## - పున ప్రతిష్ట ఉత్సవాలకు ఆహ్వానించిన కమిటీ సభ్యులు



**తాండూర్ మార్చి 11 (ప్రజా దర్బార్)** పట్టణంలోని ఇంద్రానగర్లో గల శ్రీరామ మందిర దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం దేవాలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని శాలువాతో సన్మానించి పునర్ ప్రతిష్ట కార్యక్రమాలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దేవాలయ పునర్ నిర్మాణంకు తన వంతుగా విరాళంగా లక్ష రూపాయలను ప్రకటించారు. అదేవిధంగా ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు పున ప్రతిష్టపన కార్యక్రమాలు జరుగుతున్నాయని27వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవాలు జరుపుతున్నట్లు కమిటి సభ్యులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్, 6వ వార్డు కౌన్సిలర్ అనిల్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, అంజలయ్య, చంద్రశేఖర్, భద్రయ్య లు పాల్గొన్నారు.


# యాద్దేచ్ఛగా అక్రమ నిర్మాణాలు - పట్టించుకోని అధికారులు



**తుర్కయంజాల్ మార్చి 11(ప్రజాదర్బార్)**ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూరు డివిజన్ పరిధిలోని మునగనూరులో నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ షెడ్డు నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందిన కనీసం అధికారులు స్పందించని స్థితిలో ఉన్నారని పలు విమర్శలు వస్తున్నాయి. సర్కిల్ పరిధిలోని మునగనూరు ఇందిరా పబ్లిక్ స్కూల్ ఎదురుగా కమర్షియల్ భారీ షెడ్డును నిర్మిస్తున్నారు. ఈ విషయమై సర్కిల్ అధికారులకు ఫిర్యాదులు అందిన చూస్తూ చూడనట్టు వ్యవహరించడం పై అధికారుల తీరుపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. షెడ్ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టకపోవడం తో అక్రమ నిర్మాణ దారులు రెచ్చిపోయి నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో సర్కిల్ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లు తుంది. ఇప్పటికైనా సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు పేర్కొంటున్నారు.

# వేసవిలో తాగునీటికి ప్రత్యేక చర్యలు

## - అన్నారం 8వ వార్డులో మినరల్ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ



**జిన్నారం (గుమ్మడిదల), మార్చి 11 (ప్రజాదర్బార్)**:వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా పురపాలక సంఘం తరపున ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు.గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం 8వ వార్డులో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ గత కొన్ని నెలలుగా సాంకేతిక సమస్యల కారణంగా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవ రెడ్డి చర్యలు తీసుకొని ప్లాంట్‌కు మరమ్మత్తులు చేపట్టి తిరిగి ప్రారంభించేలా ఏర్పాట్లు చేశారు.బుధవారం వార్డు కౌన్సిలర్ బెంబడి సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మరియు ప్రజల సమక్షంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో పురపాలక సంఘం పరిధిలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు తుపాకుల రాధిక, మేడిపల్లి మురళి, ఆర్ల కిషన్, గోకర్ నిర్మల గౌడ్, మద్ది సోనీ రెడ్డి, నాయకులు రుక్మారెడ్డి, జయశంకర్ గౌడ్, వెంకట్రాం రెడ్డి, తుపాకుల రాజు, హుస్సేన్, మద్ది శేఖర్ రెడ్డి తదితరులు, నాయకులు, యువకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలల 100 మీటర్ల పరిధిలో మత్తు పదార్థాలు విక్రయించరాదు.......

## - అదనపు ఎస్పి మహేందర్....








**మెదక్ ప్రతినిధి, మార్చి 11:( ప్రజా దర్బార్)** పాఠశాలల పరిధిలో ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించరాదని విక్రయిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. బుధవారం నాడు డిస్టిక్ లెవెల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆన్ డ్రగ్ అబ్యూస్ ఫర్ ప్రహరీ క్లబ్ స్టూడెంట్ మెంబర్స్ కొరకు మెదక్ జిల్లా డైట్ కళాశాల హవేలీ ఘనాపూర్ యందు జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎంపిక చేయబడిన 15 ప్రభుత్వ మరియు ఐదు ప్రైవేటు పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఇ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ప్రహరీ క్లబ్ ని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని, పాఠశాల 100 మీటర్ల పరిధి లోపల ఎవరు కూడా మత్తు పదార్థాలు విక్రయించకూడదని అలా ఎవరైనా విక్రయించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఇలా సమాచారం ఇచ్చినటువంటి వ్యక్తుల వివరాలు ఎవరికీ తెలవకుండా గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.సిసిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈగల్ ఫోర్స్/ నార్కోటిక్స్ విభాగం గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేయడం జరిగింది. గంజాయి గానీ కల్తీకల్లు గానీ ఇతరత్రా మత్తుపదార్థాలు, విద్యార్థుల ఆలోచన విధానాన్ని ఏ విధంగా ప్రభావం చూపెడుతున్నది, విద్యార్థులు వెసన పదార్థాలైన మత్తు పదార్థాలకు బానిసలవుతూ జీవితం ఎలా నాశనం చేసుకుంటున్నారని వివరించడం జరిగింది.కార్యక్రమానికి విచ్చేసిన అందరి చేత ఆంటీ డ్రగ్స్ పలెడ్జి చేయించడం జరిగింది. సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి , అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ నవీన్ పాల్గొన్నారు.జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజు కార్యక్రమాన్ని కోఆర్డినేట్ చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ప్రభాకర్,పుష్ప వేణి, రేణుకాదేవిలు వ్యవహరించారు.

# మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు -- మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష--లోకేష్ గౌడ్



**మర్రిగూడ, మార్చి 11:** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని మర్రిగూడ మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఘనంగా ఏర్పాటు చేశారు. మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష--లోకేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు సాయంత్రం ఉపవాస విరమణ సమయానికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి వారికి ఆతిథ్యం అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వీరమళ్ళ శిరీష--లోకేష్ గౌడ్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. ఈ పవిత్ర నెలలో ముస్లింలు నెలపాటు ఉపవాసాలు పాటిస్తూ ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇస్తారని అన్నారు. అలాంటి పవిత్ర సమయంలో ఉపవాసం ముగించుకునే సందర్భంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామంలో అన్ని మతాల ప్రజలు సోదరభావంతో కలిసి ఉండటం ఎంతో సంతోషకరమని, ఇలాంటి కార్యక్రమాలు మతసామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని చెప్పారు.అలాగే గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవం, సహకారంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. రంజాన్ మాసం శాంతి, సహనం, సేవా భావాన్ని మనకు నేర్పుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, మాజీ ఎంపీపీ వెంకటేష్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ మహేశ్వరం రమేష్, ముస్లిం మత పెద్దలు, వార్డు సభ్యులు యండి జమీర్, మాజీ కోఆప్షన్ సభ్యులు యాకుబ్ అలీ, వెంకటంపేట శేఖర్, యండి జబ్బార్, అశ్వక్, యూసుఫ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్



**మద్దూర్: మార్చి 11(ప్రజా దర్బార్)**మద్దూర్ పట్టణంలో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తున్న వారిపై పోలీసులు మద్దూర్ ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించి తనిఖీలు నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల డ్రైవర్ మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని చెప్పారు. అందువల్ల ప్రజలు మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకూడదని సూచించారు.అదేవిధంగా వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, అధిక వేగంతో వాహనాలు నడపకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం వంటి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై విజయ్ కుమార్ హెచ్చరించారు.

# మరిపెడలో ఘనంగా 'ప్రజాపాలన - ప్రగతి

## - ప్రణాళిక' మెగా హెల్త్ క్యాంపు -410 మందికి ఉచిత వైద్య సేవలు



**మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 11** :-మరిపెడ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన మెగా స్పెషాలిటీ హెల్త్ క్యాంపు విజయవంతమైంది. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ రవి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యతని, నిపుణులైన వైద్యులతో స్థానికంగానే ఉచిత వైద్య సేవలు అందించడం శుభపరిణామమని కొనియాడారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, స్త్రీ వైద్య నిపుణులు, కంటి, దంత మరియు శిశు వైద్య నిపుణులు మొత్తం 410 మంది బాధితులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భూక్యా రవి రాథోడ్, డిప్యూటీ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్లు సారంగం, ప్రత్యూష, పవన్ కుమార్ పాల్గొన్నారు. రెవెన్యూ మరియు మండల అధికారులలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీవో సోమ్లాల్ హాజరయ్యారు .మున్సిపాలిటీ తరపున చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు భాస్కర్, భద్రమ్మ, గౌతమ్ రెడ్డి, మెరుగు రాము మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, నాయకులు తాజ్, రాంలాల్, శ్రీపాల్ రెడ్డి, కాలం రవీందర్ రెడ్డి మరియు ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

# గ్రామంలో మౌలిక వసతులపై దృష్టి సారించాలి

**- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**- జిల్లా ఆస్పత్రికి తనిఖీ చేసిన కలెక్టర్**



**తాండూరు మార్చి 11( ప్రజా దర్బార్)** గ్రామంలో మౌలిక వసతులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.గ్రామ పంచాయతీ -- ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా తాండూర్ నియోజకవర్గం గౌత పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు.గౌతాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలు గురించి సమగ్రంగా చర్చించారు.గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతిపై మాట్లాడారు.గ్రామ పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక వసతుల పరిస్థితి పై ఆరా తీశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగంగా మరియు పారదర్శకత తో చేయాలనీ అధికారులకు ఆదేశించారు.గ్రామ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలతో సమన్వయం కలిగి పని చేయాలని ఆదేశించారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సేవల మెరుగుదల కోసం సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.. గౌతాపూర్ పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు. ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు గణితం బోధించి, విద్యార్థులచే చదివించారు. ఈ సందర్భంగా కిచెన్ ను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు.చెంగోల్ గ్రామ పంచాయతీ పరిదిలో మురికి కాలువ లను పరిశీలించి, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గ్రామం లో చెత్త సేకరణ జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి ని పరిశీలించారు.. ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ఐ సి యు, డయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ



వార్డ్, జనరల్ వార్డ్,ఐ సి టి సి ల్యాబ్, గర్భిణీ లకు చికిత్స అందించే సెంటర్ ను, మహిళా వార్డ్ ను ఆసుపత్రి లో ప్రతి రూమ్ ను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది హాజరయ్యారని, ఎన్ని అంబులెన్సు లు ఉన్నాయని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఓపి ని తనిఖీ చేశారు. అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ బగీరథ వాటర్ సప్లై ఉందా, ఆసుపత్రి లో ఉన్న సమస్య ల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాదికారి రేణుకా దేవి, తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్, తహసీల్దార్ తారా సింగ్, ఎం పి డి ఓ విశ్వ ప్రసాద్, సర్పంచ్ లు సృజన, నర్సమ్మ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 11(ప్రజాదర్బార్)**తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలన్నారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక, ఉపాధ్యాయులు మీనాదేవి ,ఎండి రజియా సుల్తానా, నీల రమేష్, ఏఏపిసి చైర్మన్ రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు

## పౌష్టికాహార కిట్లు అందించిన సర్పంచ్



**పెంచికల్ పేట్,ప్రజాదర్బార్ :**మండలంలోని గోంట్లపేట గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ దుర్గం పోసన్న ఆధ్వర్యంలో బుధవారం ఏఎల్ఎంఎస్సి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం కిశోర బాలికలకు,గర్భిణులు, బాలింతలకు సర్పంచ్ పౌష్టికాహార కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాన్నారు. వేసవికాలందృష్ట్యా పిల్లల ఆరోగ్యం ఆహారం మంచినీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గిరుగుల చిన్నయ్య, వార్డ్ సభ్యులు తోగం సాయి, అంగన్వాడీ కార్యకర్త బండి రాజమణి నాయకులు బండి చలం పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులతో సర్పంచ్ వనభోజనాలు



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ :**పెంచికల్ పేట్ మండలంలోని దరోగపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం విద్యార్థులకు వన భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేయగా దర్గాపల్లి సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి హరీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల్లో కలిసి వన భోజనాలు చేసి ఆట,పాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో స్నేహభావంతో పాటు సరదాగా గడిపేందుకు వనభోజనాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు . ఆటపాటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, కార్యదర్శి మధుకర్,విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పంట పొలాన్ని చదును చేసిన రెవెన్యూ అధికారులు

**- కొహెడ రైతు ఆగమయ్యకు చెందిన నాలుగు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం**

**- జేఏసీ నాయకులతో కలిసి ఆందోళనకు దిగిన రైతు**

**తుర్కయాంజాల్, మార్చి 11 (ప్రజా దర్బార్)**రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధిలోని కొహెడ గ్రామానికి చెందిన రైతు ఆగమయ్యకు సర్వే నెంబర్ 167/1లో ఉన్న నాలుగు ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయడంతో వివాదం నెలకొంది. ఈ భూమిని తమ కుటుంబం తాతల కాలం నుంచి సుమారు 100 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని రైతు ఆగమయ్య తెలిపారు.అభివృద్ధి పనుల పేరిట దళితులు, బీసీలకు చెందిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోందని, తగిన నష్టపరిహారం చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములపై హక్కు లేదని అధికారులు చెప్పడం రైతులను అయోమయంలోకి నెడుతున్నదని స్థానికులు పేర్కొన్నారు.ఆగమయ్య పొలాన్ని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నంలో భాగంగా అందులో ఉన్న జొన్న, సొప్ప పంటలను రాత్రి సమయంలో తొలగించి భూమిని చదును చేసినట్లు రైతు ఆరోపించారు. ఆందోళనకు దిగిన కోహెడ జేఏసీ నాయకులు ఈ ఘటనకు నిరసనగా బుధవారం రైతు ఆగమయ్య కొహెడ జేఏసీ నాయకులతో కలిసి సర్వే నెంబర్ 167/1 వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు కందాల బలదేవరెడ్డి మాట్లాడుతూ, ఈ నిరసన ఇంతటితో ఆగదని, రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నీడ లేకుండా ఎర్రటి ఎండల్లో కూర్చుని నినాదాలు చేస్తూ నిరసనలు తెలియజేశారు.రైతుకు నష్టపరిహారంగా ఎకరాకు 500 గజాల చొప్పున భూమిని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ధర్నా స్థలానికి వచ్చిన పోలీస్, రెవెన్యూ అధికారులు ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయారని జేఏసీ నాయకులు ఆరోపించారు.అభివృద్ధి పనుల పేరిట ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని వారు మండిపడ్డారు. రైతులకు సరైన నష్టపరిహారం ప్రకటించకుండా కొహెడ సర్వే నెంబర్ 167/1లో ప్రభుత్వ పనులు ప్రారంభిస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని



హెచ్చరించారు.సుమారు 100 సంవత్సరాలుగా దళితులు, బీసీలు సాగు చేస్తున్న భూములను పరిహారం లేకుండా తీసుకుంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి తప్పుడు నివేదికలు ఇస్తూ రైతుల భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని, రైతులను బెదిరించడం సరికాదని జేఏసీ నాయకులు ఆరోపించారు.రైతు ఆగమయ్య ఆవేదనఈ సందర్భంగా ఆగమయ్య రైతు మాట్లాడుతూ, తమ కుటుంబం 100 సంవత్సరాలుగా ఈ భూమినే సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇప్పుడు అధికారులు ఈ భూమిపై ఎలాంటి హక్కు లేదని చెప్పడం సరైన సమాధానం కాదన్నారు. తమకు నష్టపరిహారంగా ఎకరాకు 500 గజాల చొప్పున భూమిని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు

**- జిల్లా మానసిక ఆరోగ్యాధికారి డా.రమణ సలహాలు, మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

**రామారెడ్డి, 11 మార్చి ( ప్రజాదర్బార్ ) :**రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యం లో పదవ తరగతి విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, అధిగమించాల్సిన అవరోధాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయకుడు ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థు లు పరీక్షా ఒత్తిడి, మానసిక సమస్యలు, మాదక ద్రవ్యాల ప్రమాదాల గురించి తెలుసుకున్నారు. డా.రమణ సలహాలు జిల్లా మానసిక ఆరోగ్యాధికా రి మాట్లాడుతూ, పరీక్షల సమయంలో విద్యార్థు లు ఎదుర్కొనే మానసిక అవరోధాలు - ఆందోళన, మర్చిపోవడం, స్నేహితులతో పోల్చుకోవడం వంటివి గురించి వివరించారు. పదవ తరగతి అంటే మార్కులు, ర్యాంకులు మాత్రమే కాదు, జీవితంలో అనేక లక్ష్యాలు సాధించాల్సి ఉంటుం దని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. మానసిక సమస్యలను అధిగమించ డానికి ప్రణాళికాబద్ధ క్రమశిక్షణ చదువు, ప్రతి 40 నిమిషాలకు చిన్న నడక, మెడిటేషన్, ఉదయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, 15 నిమిషాల నడక, 7-8 గంటల నిద్ర, కార్బోహైడ్రేట్స్, ఫైబర్ ఆహారం తీసుకోవాలని సలహా ఇచ్చారు. తక్కువ మార్కులు వచ్చినా తొందరపడి నిర్ణయాలు తీసు కోకూడదని, సమస్యలు ఎదురైతే సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం ఎక్సైజ్



ఎస్ ఐ విక్రమ్ మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. టీనేజీ వయసులో శారీ రక, మానసిక మార్పుల వల్ల మత్తు పదార్థాల ప్రలోభానికి గురికాకూడదని హెచ్చరించా రు. కోపాన్ని పెంచుకోకూ డదు, ఒత్తిడికి మత్తు పదార్థాలు, సోషల్ మీడియా, సినిమా ట్రిక్స్‌కు బానిసలుగా మారకూడదని, తల్లిదండ్రుల ఆశయాలు, దేశం కోసం ఆలోచించాలని తెలిపారు. మత్తు పదార్థాలు మెదడును ప్రభావితం చేసి భవిష్యత్తును దుర్మా ర్గంలోకి నడిపిస్తాయని, జైలు జీవితానికి దారి తీస్తాయని వివరించారు. పదవ తరగతిని భవిష్యత్ మొదటి మెట్టుగా పేర్కొంటూ, కష్టపడి ఇష్టంతో చదివి మానసిక సమస్యలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. మానసిక సమస్య లు వచ్చినా వైద్యులను లేదా టెలిమానస్ టోల్‌ఫ్రీ 14416కు సంప్రదించాలని, డ్రగ్స్ సమాచారం 14446కు ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మాదక ద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేయించారు పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.సురేష్, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎర్ర జొన్న రైతులను పట్టించుకోకపోవడం శోచనీయం

**- ఎర్రజొన్న పంటకు క్వింటాలుకు 4500 మద్దతు ధర ఇవ్వాలి**

**- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాసరెడ్డి డిమాండ్**

**ఆర్మూర్ మార్చ్ 11 (ప్రజా దర్బార్ )**ఆర్మూర్ లో బుధవారం నాడు భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి ఎర్ర జొన్నలపై పాత్రికేయుల సమావేశం లో మాట్లాడడం జరిగింది రాష్ట్రంలో ఎర్ర జొన్న పంట ఆర్మూర్ డివిజన్ ప్రాంతంలోనే పండుతోంది ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా రైతాంగం ఎర్ర జొన్న సాగు విస్తీర్ణం గతంలో సుమారు48 వేల ఎకరాల వరకు ఎర్రజొన్న సాగు చేస్తా ఉంటిమి కానీ కాలకమైన మొక్కజొన్న వైపు పోతూ రైతాంగం ఎర్ర జొన్న ఈ సంవత్సరం చాలా తగ్గించి సుమారు 22,000 ఎకరాలు విస్తీర్ణం అయినా రైతులకు నాలుగు నుంచి ఐదు వేల వరకు మద్దతు ధర వస్తుందని ఆశించడం జరిగింది. కానీ ఎర్ర జొన్న వ్యాపారస్తులు సిండికేట్ అయి రైతాంగానికి ఈరోజుకు 3300 రూపాయలకు తగ్గించి కొనుగోలు చేస్తా ఉన్నారు ఉత్తరాది రాష్ట్రాలకు ఎర్రజొన్న పంట డిమాండ్ ఉన్న ఎక్స్పోర్ట్ పేరు మీద వ్యాపారస్తులు రైతుల్ని నిండా ముంచుతా ఉన్నా ఇక్కడున్నటువంటి అధికారులు కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇప్పటివరకు ఈ యొక్క ఎర్రజను రైతులపై పట్టించుకోకపోవడం శోచనీయమని నూతుల శ్రీనివాస్ రెడ్డి ఖండించాడు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి రైతాంగానికి




ఎర్రజొన్న పంటకు క్వింటాలుకు 4,500 వరకు ఇప్పించే విధంగా చూడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది లేకుంటే గతంలో ఎర్ర జొన్న పంటపై ఉద్యమాలు జరిగాయి మళ్లీ రానున్న రోజుల్లో భారతీయ జనతా కిసాన్ మోర్చా రైతాంగం ఎండ ఉండి మద్దతు ధర వచ్చేంతవరకు.ఉద్యమాలు చేపడుతామని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తా ఉన్నాం ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు, రైతు నాయకులు చిట్టి భజన, రైతులు నారాయణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు

# జడ్పీ బాలుర పాఠశాలను ఆదర్శ పాఠశాలగా మార్చటానికి కృషి చేస్తా

**- ప్రముఖ వ్యాపార వేత్త: పబ్బ విజయ్ కుమార్**

**దోమకొండ మార్చ్ 11 ( ప్రజా దర్బార్ )**తాను చదువుకున్న దోమకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని దోమకొండ గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాదులో నివాసం ఉంటున్న ప్రముఖ వ్యాపారవేత్త పబ్బ విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: తన సొంత డబ్బులు కోటి రూపాయలతో జడ్పీ బాలుర పాఠశాలను అధునాతనంగా మార్చటానికి కృషి చేస్తానన్నారు. కోటి రూపాయల విలువగల పనులకు తన తల్లిదండ్రులు పబ్బ రుక్కమ్మ - బల రామయ్య జ్ఞాపకార్థం ముందుకు రాగా, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులు చేయటానికి ఉత్తర్వులు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు . బుధవారం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రాధాలక్ష్మి ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్ కు పాఠశాల



విద్యాశాఖ డైరెక్టర్ నుంచి వచ్చిన ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య తోపాటు పాలకవర్గ సభ్యులు, మాజీ జడ్పిటిసి తీగల తిర్మల్ గౌడ్ లు విరాళ దాత విజయ్ కుమార్ ను అభినందించారు. కార్య క్రమంలో ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు కటికే శ్రీనివాస్, అమర్ నాథ్, రవి, నాయకులు పున్న లక్ష్మణ్, తీగల సుదర్శన్ గౌడ్, పబ్బ గోపాల్, అబ్రబోయిన స్వామి, సీతారాం మధు, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 11** :యాదగిరిగుట్టలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్య కళాశాల నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించిన కలెక్టర్,అక్కడ చేపట్టాల్సిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.వైద్య కళాశాల నిర్మాణ పనులు,ప్రస్తుతం చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు.అనంతరం వైద్య కళాశాల భవనానికి సంబంధించిన నమూనా మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు,వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండేలా భవన నిర్మాణాన్ని ప్రణాళిక చేయాలని ఆయన సూచించారు.వైద్య కళాశాల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. వైద్య కళాశాల నిర్మాణం పూర్తయితే జిల్లాలో వైద్య విద్యకు మరింత ప్రోత్సాహం లభించడమే కాకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు,ఇంజినీరింగ్ విభాగం డీఈతో పాటు తహశీల్దార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com